మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట
వార్త



## గ్రామ సభను పరిశీలించిన కలెక్టర్ క్రాంతి



చేరియాలలో గ్రామసభను పరిశీలిస్తున్న కలెక్టర్

**కంది, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని చేరియాలలో మంగళవారం కొన సాగుతున్న ప్రజాపాలన గ్రామసభను సంగారెడ్డి జిల్లా కలెక్టర్ క్రాంతి వల్లూరు పరిశీలించారు. గ్రామసభలో ప్రజల నుంచి అధికారులు 4 సంక్షేమ పథకాలకు అందచేసిన దరఖాస్తుల తీరును పరిశీలించి అధికారులకు కలెక్టర్ పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ విజయలక్ష్మి, చేరియాల ఇంచార్జి డిప్యూటీ తహసీల్దార్ ఎస్.మల్లేశం, పంచాయతీ కార్యదర్శి వాణి తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ : డిపివో

**నంగునూర్, జనవరి 21, ప్రభాతవార్త :**

అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులను అందజేయడం జరుగుతుందని రేషన్ కార్డుల దరఖాస్తుల స్వీకరణ నిరంతర ప్రక్రియ అని ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని డిపివో దేవకీదేవి అన్నారు. మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరులతో అమె మాట్లాడారు.మండల వ్యాప్తంగా ఇప్పటీ వరకు కొత్త రేషన్ కార్డుల కోసం 996 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు.పాత రేషన్ కార్డులో మెంబర్ యాడింగ్ కోసం 2078 మంది దరఖాస్తులు చేసుకోవడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం 3577 దరఖాస్తులు చేసుకోగా అందులో 2712 మందిని లబ్ధిదారులుగా గుర్తించడం జరిగిందన్నారు. 202324లో గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కనీసం 20 రోజులు పని చేసిన కూలీలు మాత్రమే యేడాదికి రూ.12 వేలు అందించడం జరుగుతుందన్నారు. వ్యవసాయం చేయని భూములకు రైతు భరోసా రాదన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు.



అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న కేంద్ర మంత్రి బండి సంజయ్

## రాజకీయాలకతీతంగా మండల అభివృద్ధికి కృషి
### కేంద్ర మంత్రి బండి సంజయ్

**బెజ్జంకి, జనవరి 21, ప్రభాతవార్త :** రాజకీయాలకతీతంగా మండల అభివృద్ధికి కృషి చేస్తామని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో రూ.3 కోట్లతో నిర్మించిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన భవనాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ, ఎమ్మెల్సీ భానుప్రసాద్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీలు వేరైనా ప్రజలకు సేవ చేసే లక్ష్యంతోనే ముందుకు సాగుతామన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో ఉమ్మడి జిల్లాను అభివృద్ధి చేసేందుకు ఎల్లప్పుడూ కృషితోపాటు సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇతర బ్యాంక్‌సంస్థలను రైతులు వినియోగించుకోవాలన్నారు. తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సంస్థల అభివృద్ధికి సహకరించాలన్నారు.పిఎసిఎస్ భవనాన్ని నూతన హంగులతో తీర్చిదిద్దిన చైర్మన్ తన్నీరు శరత్‌రావు, కమిటీ డైరెక్టర్లన ఆయన అభినందించారు. అనంతరం పిఎసిఎస్ కమిటీ ఆధ్వర్యంలో బండి సంజయ్, సత్యనారాయణ, భానుప్రసాద్‌లను శాలువాలతో ఘనంగా సత్కారించి జ్ఞాపకాలను అందజేశారు. కార్యక్రమంలో బిజెపి,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాపాలన గ్రామ సభలో అర్హుల ఎంపిక
### -సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ చంద్రశేఖర్



గ్రామసభలో పాల్గొన్న అదనపు కలెక్టర్ చంద్రశేఖర్

**జహీరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** ప్రజాపాలన గ్రామ సభలో ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలకు అర్హులను ఎంపిక చేస్తామని సంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్ అన్నారు. మంగళవారం పట్టణంలోని మాణిక్‌ప్రభు వీధిలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామ సభకు అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ త్వరలో అందచేసే 4 సంక్షేమ పథకాలకు ప్రజల నుంచి ధరఖాస్తులు స్వీకరించడం జరిగిందన్నారు. అందిన ధరఖాస్తుల వివరాలను గ్రామసభలో చదివి వినిపించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ ప్రత్యేక అధికారి, ఆర్డీఓ రామ్‌రెడ్డి, కమీషనర్ ఉమామహేశ్వర్‌రావు, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్లు కండెం నర్సింలు, యేనుస్, మోయిన్, శేఖర్, వరణ్, దత్తాత్రి తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా మండలంలోని అల్గోల్, ఉగ్గెల్లి గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభల్లో మండల ప్రత్యేక అధికారి, ఏడిఏ బిక్షపతి, ఎంపిడిఓ మహేందర్‌రెడ్డి, అధికారులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

**మొగుడంపల్లి మండలంలో గ్రామ సభలు...**

మొగుడంపల్లి మండలంలోని కామ్‌జమాల్‌పూర్, గోట్టిగార్‌పల్లి గ్రామాల్లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభల్లో అదనపు కలెక్టర్ బి చంద్రశేఖర్ పాల్గొన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ మహేష్, తహసీల్దార్ హసీనా బేగం, మండల ప్రత్యేక అధికాంరి, ఆయా శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## నేటి నుంచి కాంప్లెక్స్ సమావేశాలు

**రామాయంపేట, జనవరి 21, ప్రభాతవార్త :** మండలంలో జనవరి 21, 22 తేదీలో 50 శాతం ఉపాధ్యాయులతో కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహిస్తున్నట్లు ఎంఈఓ అయిత శ్రీనివాస్ తెలిపారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్‌లో జరిగిన కాంప్లెక్స్ సమావేశంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు, సిఆర్పిలు, ఆర్పీలు వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులతో కలసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఏపీఏఆర్ గురించి వివరించడం జరిగింది.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు
### సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

**జగదేవ్‌పూర్, జనవరి 21 (ప్రభాతవార్త):** అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని సిద్దిపేట జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తిమ్మాపూర్, రాయవరం, పలుగుగడ్డ, మాందాపూర్, జంగంరెడ్డిపల్లి, తీగుల్‌నర్సాపూర్, ధర్మారం, తీగుల్ గ్రామాల్లో రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల మంజూరు సంక్షేమ పథకాలపై గ్రామసభలను జగదేవ్‌పూర్ ఎంపిడిఓ బి.యాదగిరి ఆధ్వర్యంలో క్లస్టర్ ఆఫీసర్ల వారీగా నిర్వహించారు. రాయవరం గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని, ప్రజా పాలనలో అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. గ్రామసభలలో అర్హులైన వారిని ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. రైతు భరోసా పథకంలో భాగంగా సాగుకు యోగ్యమైన భూములకు మాత్రమే తెలంగాణ ప్రభుత్వం రైతు భరోసా అందిస్తుందని అన్నారు. ఎవరూ అధైర్యపడవద్దని, నిజమైన అర్హులకు సంక్షేమ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డి, తహసీల్దార్ కృష్ణమోహన్‌రావు, ఎంపిఓ ఖాజా మొయినొద్దీన్, మండల వ్యవసాయాధికారి యు.వసంతరావు, వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.



గ్రామసభలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

### మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



గ్రామసభలో మాట్లాడుతున్న కలెక్టర్ రాహుల్ రాజ్

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 21 ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధిచేకూర్చడానికే గ్రామసభలు నిర్వహిస్తున్నామని, సంక్షేమ పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, ప్రజలు ఎలాంటి అపోహాలు, ఆందోళనకు గురి కావద్దని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్‌రాజ్ అన్నారు. మంగళవారం క్షేత్రస్థాయి గ్రామసభల పరిశీలనలో భాగంగా కలెక్టర్ రాహుల్ రాజ్ మెదక్ పట్టణంలో వార్డుసభలు, మెదక్, శివాయిపల్లి, హవేలీ ఘనపూర్ మండలం ఔరంగాబాద్ తండా ప్రజాపాలన గ్రామసభలలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ రాహుల్‌రాజ్ మాట్లాడుతూ ఈ నెల 26వ తేదీ నుండి ప్రభుత్వం అమలు చేయనున్న రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, ఆహార భద్రత (రేషన్) కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకా లకు లబ్ధిదారుల ఎంపికకు 16వ తేది నుండి 20వ తేదీ వరకు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించినట్లు తెలిపారు. క్షేత్రస్థాయి విచారణ తదుపరి లబ్ధిదారుల ఎంపికకు 21వ తేదీ నుండి 24వ తేది వరకు గ్రామ పంచాయతీ, మున్సిపల్ వార్డుల్లో గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామసభలలో పథకాలకు గుర్తించిన లబ్ధిదారుల జాబితా గ్రామస్థులు సమక్షంలో చదివిన తదుపరి ప్రజలనుండి అభ్యంతరాలను తీసుకోనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సాగుకు యోగ్యమైన భూములను పక్కాగా నిర్ధారించామని, ఇంకనూ ఎవరైనా ఉంటే దరఖాస్తు చేయాలని సూచించారు. పంట సాగవుతున్న ప్రతి ఎకరాకు ప్రభుత్వం రైతు భరోసా పథకం కింద రెండు విడతలుగా ఎకరానికి 12 వేల రూపాయల చొప్పున పెట్టుబడి సాయం అందిస్తుందని తెలిపారు. సాగు భూమి లేని వ్యవసాయ కూలీ కుటుంబాలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద నెలకు వేయిరూపాయలు మంజూరు చేయుటకు తయారు చేసిన జాబితా గ్రామసభల్లో పెట్టడం జరిగిందని, అర్హులైన వారి పేర్లు లేకపోతే దరఖాస్తు ఇవ్వాలని సూచించారు. ఈ పథకానికి ఎలాంటి సాగు భూమి లేకుండా, 2023-24 ఆర్థిక సంవత్సరంలో కనీసం 20 రోజులు ఉపాధి హామీ పథకం పనులు చేసిన కుటుంబాలను అర్హులుగా తీసుకోనున్నట్లు తెలిపారు. కొత్త రేషన్ కార్డుల కోసం వచ్చిన దరఖాస్తులను సమగ్ర పరిశీలన జరిపి,ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా అర్హులను నిర్ధారించామని, పేరు రాని అర్హులు ఉంటే దరఖాస్తు ఇవ్వాలని, అందుబాటులో లేని వారు ఎంపీడీవో కార్యాలయాల్లోని ప్రజాపాలన సహాయక కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేయొచ్చని స్పష్టం చేశారు. నాలుగు పథకాలకు అర్హులుగా గుర్తించబడిన వారివివరాలను గ్రామసభలో ప్రజల సమక్షంలో చదవడం జరిగిందని, ఎలాంటి అభ్యంతరాలు రాకపోవడంతో గ్రామసభ జాబితాకు ఆమోదం తెలిపినట్లు ఆయన తెలిపారు.ఈ పథకాలకు పేర్లు రానివారు, ఇప్పటివరకు దరఖాస్తులు చేసుకోని అర్హులైన వారుంటే వారినుండి దరఖాస్తు తీసుకోవాలని, ఆ వివరాలు రిజిస్టర్‌లో నమోదు చేయాలని ఆదేశించారు. రేషన్‌కార్డుల జారీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా తదితర పథకాలు నిరంతర ప్రక్రియ అని, అర్హత కలిగిన వారు ఎప్పుడైనా దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందర్భంగా కలెక్టర్ సూచించారు. వచ్చిన దరఖాస్తులు సమగ్రంగా పరిశీలించి విచారణ నిర్వహిస్తామని తదుపరి అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూర్చడం జరుగుతుందని తెలిపారు. ఈ విషయంలో ప్రజలు ఎలాంటి అపోహాలు, ఆందోళనకు గురి కావొద్దని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రజలను స్వయంగా జాబితాపై అభ్యంతరాలున్నాయా?అని అడిగి తెలుసుకున్నారు. గ్రామ సభ ప్రారంభానికి ముందు ప్రభుత్వ సందేశాన్ని ఎంపీడీవో చదువి పినిపించారు. ఈ గ్రామసభలో మెదక్ మున్సిపల్ చైర్ పర్సన్ చంద్రపాల్, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, సంబంధిత ప్రజాప్రతినిధులు, ప్రభుత్వాధికారులు పాల్గొన్నారు.



తిప్పారంలో గ్రామ సభలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్

## వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతుభరోసా
### జిల్లా అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్

**కొండపాక, జనవరి 22, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిచడం జరుగుతుందని జిల్లా అదనపుకలెక్టర్ అబ్దుల్ హమీద్ తెలపారు. మంగళవారం కుకునూరుపల్లి మండల కేంద్రంలోని తిప్పారంలో ప్రజాపాలనలో భాగంగా గ్రామసభను నిర్వహించారు. గ్రామసభలో పాల్గొని అయన మాట్లాడారు. ఇందరమ్మ ఇండ్లు, కొత్త రేషన్ కార్డుల కోసం ఇప్పటి వరకు దరఖాస్తు చేసుకొని వారు, ఇప్పటి దరఖాస్తు చేసుకున్న అబ్ధిదారుల లిస్టులో పేర్లు రాని వారు తిరిగి గ్రామ సభలో దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు, వ్యవసాయ యోగ్యంకాని భూములకు రైతుభరోసా చెల్లించడం జరుగదని తెలిపారు. అంతకు ముందు గ్రామ సభ ఉద్దేశంను పంచాయతీ కార్యదర్శి మమత సభకు చదివి వినిపించారు. కార్యక్రమంలో కార్యక్రమంలో మండల ప్రత్యేకధికారి మాదవి, తహశీల్దార్ మల్లికార్జున్‌రెడ్డి, ఎంపిఒ మల్లికార్జున్‌రెడ్డి, అర్ఐ సత్యనారాయణ, ఎఈఒ, తదితరులు పాల్గొన్నారు.

## వాహనదారులు బాధ్యతగా డ్రైవింగ్ చేయాలి
### మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి

**మెదక్ రూరల్, జనవరి 21 ప్రభాతవార్త :** కొద్దిపాటినిర్లక్ష్యం ఫలితంగా కుటుంబాలు రోడ్డు పాలవుతాయనే విషయాన్ని గ్రహించాలని మెదక్ జిల్లా ఎస్పీ ఉదయ్‌కుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగా రోడ్డు ప్రమాదాలు జరిగిన స్థలంలో ప్రమాదాల నివారణలో భాగంగా ఎన్‌హెచ్-44, ఎన్‌హెచ్- 161, ఎన్‌హెచ్-765డీపై అధిక వేగంతో వచ్చే వాహనాలను గుర్తించి వాటి వేగన్ని రికార్డు చేసి భారీ జరిమానా విధించబడుతుందన్నారు. మద్యం తాగి నిర్లక్ష్యంగా వాహనాలు నడపరాదని, అతి వేగంగా, అజాగ్రత్తగా సెల్‌ఫోన్ మాట్లాడుతూ వాహనాలు నడపరాదన్నారు. వాహనాలు నడిపి నప్పుడు అందరూ సీట్ బెల్ట్ ధరించి ఉండాలని, మోటార్‌సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు అప్పజెప్పవద్దని హెచ్చరించారు. ప్రతి ఒక్కరూ కుటుంబం పట్ల, సమాజం పట్ల బాధ్యతగా ఉండి డ్రైవింగ్ చేయాలని, తద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చన్నారు. కొందరు వాహనాలకు నెంబర్ ప్లేట్స్ తీసివేసి రోడ్లపై తిరుగుతున్నారని, ఆ వాహనాలను సీజ్ చేసి కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎస్ఐ పర్యవేక్షణలో వాహనాల తనిఖీ చేయబడు తుందని, ప్రతి వాహనదారుడు తమ వాహనాలకు నంబర్ ప్లేట్ కలిగి ఉండాలని అన్నారు. ఇన్సూరెన్స్ సకాలంలో చెల్లించుకోవాలని, వాహనదారుడు బయటకు వెళ్లేటప్పుడు పోలీసు వారి తనిఖీల్లో వాహనం ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహనదారుడు ధ్రువపత్రాలు లేనట్టయితే సంబంధిత రవాణా శాఖకు వెళ్లి తమ వాహనాన్ని రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించి రోడ్డు భద్రతలో భాగ స్వాములు కావాలని అన్నారు.



సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న సీపీ డాక్టర్ అనురాధ

## బ్యాంకులలో సిసి కెమెరాలు 24 గంటలు పని చేసేలా చూసుకోవాలి : సిపి డాక్టర్ అనురాధ

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి:**

బ్యాంకులలో సీసీ కెమెరాలు 24 గంటలు పని చేసేలా చూసుకోవాలని సీపీ డాక్టర్ అనురాధ తెలిపారు. సీపీ కార్యాలయంలో మంగళవారం బ్యాంక్ మేనేజర్లు, రీజనల్ మేనజర్లు, లీడ్ బ్యాంక్ మేనేజర్‌తో బ్యాంకుల అంతర్గత భద్రత,ఎటిఎంల భద్రత, సీసీ కెమెరాల పనితీరుపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. బ్యాంకు వద్ద సెక్యూరిటీ గార్డ్‌ను ఏర్పాటు చేసుకోవాలన్నారు. బ్యాంకులో ఏ సంఘటన జరిగినా అల్లారం సిస్టం పని చేసేలా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండాలన్నారు. బ్యాంకులో తప్ప కుండా సెక్యూరిటీ మేజర్స్ తీసుకోవాలన్నారు. ప్రజలు దాచిపెట్టుకున్న బంగారం,డబ్బులు కాపాడడానికి సమన్వయంతో పని చేయాలన్నారు. ప్రతి బ్యాంకును జియోట్యాగింగ్ చేయడం జరిగిందన్నారు. బ్యాంకు అధికారులు, సిబ్బంది నూతన టెక్నాలజీతో వచ్చిన అల్లారాలను పట్టుకోవాలన్నారు. డిజిటల్ అరెస్టు అనేది లేనే లేదన్నారు. ప్రైవేటు భవనాలలో ఉన్న బ్యాంకులకు ప్రత్యేక నిఘా ఉండాలన్నారు. అనుమానస్పదంగా ఉండే ఖాతాలను కేవైసీ వెరిఫికేషన్ తరుచుగా చేయాలన్నారు. సైబర్ నేరం జరిగిన వెంటనే బాధితులకు న్యాయం జరిగే చూడాలన్నారు. జిల్లా లీడ్ బ్యాంక్ మేనేజర్ హరిబాబు తదితరులు మాట్లాడారు. సమావేశంలో పోలీసు అధికారులు శ్రీనివాస్, కిరణ్, శ్రీధర్‌గౌడ్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలి
### రామాయంపేట మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్‌గౌడ్

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న నాలుగు పథకాలకు సంబంధించి. జాబితాలో పేర్లు లేని అర్హులైన లబ్దిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని రామాయంపేట మున్సిపల్ చైర్మెన్ పల్లె జితేందర్‌గౌడ్ పేర్కొన్నారు. మంగళవారం 1,2, 3,4 వార్డులలో సభలను నిర్వహించగా, 4వ వార్డు పరిధిలోని బీసీ కాలనీలో కౌన్సిలర్ గజవాడ నాగరాజుతో కలసి మున్సిపల్ చైర్మెన్ వార్డు సభను ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ లబ్దిదారులు ఈరోజు ఒక్క రోజు మాత్రమేకాకుండా ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఎవరు ఇబ్బంది పడకుండా అర్హులైన ప్రతి ఒక్కరు దరఖాస్తు చేసుకోవాలన్నారు. కౌన్సిలర్ గజవాడ నాగరాజు మాట్లాడుతూ రామాయంపేట మున్సిపాలిటీలో 4వ వార్డు బీసీ కాలనీ అభివృద్ధిలో చాలా వెనుకబడిందని, చాలా పేదవారు ఉన్న వార్డు ఇదే అని అన్నారు. కావున ప్రభుత్వ పథకాలను అధికారులు ఈ ప్రాంతానికి చెందిన ప్రజలకు అందేటట్లు చూడాలని కోరారు. అనంతరం మున్సిపల్ అదికారులు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సందేశాన్ని ప్రజలకు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శ్రీనివాస్, వార్డు అధికారులు శిరీష, శ్రీధర్‌రెడ్డి, మెప్మా రిసోర్స్ పర్సన్ మర్కు లావణ్య, మున్సిపల్ సపోర్ట్ స్టాఫ్ బల్ల శ్రీనివాస్‌తో పాటు అంగన్‌వాడీ, ఆశా వర్కర్‌లు, వార్డు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలను అందిస్తాం

### సిద్దిపేట జిల్లా కలెక్టర్ మను చౌదరి

**కొండపాక/చేర్యాల, జనవరి 22, ప్రభాతవార్త**

అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు అత్మీయ భరోసా, రైతు భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులుగా ఎంపిక చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మను చౌదరి తెలిపారు. మంగళవారం కొండపాక మండలం దర్గా గ్రామంలో చేర్యాల మండలం వేచరేణి గ్రామంలో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభలల్లో పాల్గొని మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం అదేశాలతో ఈనెల 24 నుండి 30 వరకు నాలుగు రోజులపాలు గ్రామ, వార్డు సభలు నిర్వహించడం జరుతుందని తెలిపారు. ఇప్పటి వరకు ఇందిరమ్మ అత్మీయ భరోసా, రైతుభరోసా, కొత్త రేషన్ కార్డుల పంపిణీ, లబ్ధిదారుల ఎంపిక చేసేందుకు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించడం జరిగిదని తలిపారు. ఇప్పటి వరకు తప్పిపోయిన వారు ఎవరైన అర్హులైన లబ్ధిదారులుంటే దరఖాస్తులు చేసుకోవాలని సూచించారరు. 2023-2024 అర్థిక సంవత్సరంలో 20 రోజలు ఈజిఎస్‌లో కూలీలుగా పని చేసే భూమిలేని రైతు కూలీలను ఎంపిక చేసి సంవత్సరానికి రూ॥ 12 వేలు ఇందిరమ్మ అత్మీయ భరోసా కింద అందివ్వడం జరుగుతుందని తెలిపారు. వ్యవసాయ యోగ్యంకాని(రాళ్లు, గుట్టలు, ఎనెలు, వాగులు, ప్రాజెక్ట్ కింద, పైన ఉన్న భూమి, రహదారులు, వెంచర్ల) భూములకు ఇప్పటి వరకు ఇచ్చినట్లు రైతుభరోసా చెల్లించడం జరగదని తెలిపారు. ఇప్పటివరకు రేషన్‌కార్డుల కోసం, రేషన్ కార్డులో చేర్పులు, మార్పుల కోసం చేసుకున్న వారి జాబితాను సర్వే ద్వారా సేకరించి సిద్దం చేయడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు తప్పిపోయిన వారు అర్హులెవరైన ఉంటే గ్రామసభల్లో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తుల ప్రక్రియ నిరంతర ప్రక్రియ అన్నారు. అంతకుముందు గ్రామసభ ఉద్దేశాన్ని పంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. కార్యక్రమం తహసీల్దార్లు దిలిప్‌నాయక్, చేర్యాల తహశీల్దార్, ఎంపిడిఓలు వెంకటేశ్వర్లు, మహముద్ అలీ, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.




విద్యుత్ రైలుకు పూజలు చేసి ట్రయల్ ప్రారంభిస్తున్న అధికారులు

## అక్కన్నపేట-మెదక్‌కు....
## విద్యుత్ రైలు ఇంజన్ ట్రయల్ రన్

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 21, ప్రభాతవార్త**

రామాయంపేట మండలం అక్కన్నపేట నుండి మెదక్ జిల్లా కేంద్రానికి విద్యుత్ రైలు ఇంజన్ ట్రయల్ రన్‌ను మంగళవారం నాడు దక్షిణమధ్య రైల్వే అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అక్కన్నపేట-మెదక్ విద్యుత్ లైన్ కోసం మొత్తం ప్రాజెక్ట్ వ్యయం రూ.15.49 కోట్ల రూపాయలతో నూతనంగా నిర్మించిన విద్యుత్ లైన్‌లో ప్రస్తుతం రెండు రైళ్లు మెదక్ నుంచి డిజీల్‌తో నడుస్తున్నాయని తెలిపారు. ఈ విభాగం యొక్క విద్యుత్తీకరణ జంక్షన్‌పై మరిన్ని కోచ్‌లు, రైళ్లను నడపడానికి వీలు కల్పిస్తూ నేడు ట్రయల్ రన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఉదయం 11.30 కు అక్కన్నపేట నుండి మెదక్‌కు బయలుదేరిన ఇంజన్ విద్యుత్ వేగంతో పాటు వాటి ప్రయత్నాలను చూసామన్నారు. హైదరాబాద్ డివిజన్ యొక్క విద్యుద్దీకరణ అనేది మరింత సమర్థవంతమైన ఆధునీకరణ రైల్వేను తీర్చిదిద్దడం కోసం ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. భారతీయ రైల్వే 100 సంవత్సరాల ఎలక్ట్రిక్ జంక్షన్‌ను 1925లో ప్రారంభమై, 2025లో పూర్తి చేసుకుందని, హైదరాబాద్ డివిజన్ కూడా డోన్ నుండి ముద్కేడ్ వరకు 100 శాతం విద్యుద్దీకరణ సాధించనట్లు వారు తెలిపారు. ప్రయాణికులకు డిజిల్ రైళ్లతో పోల్చితే, విద్యుత్ రైళ్ల వేగంలోనే కాకుండా, సౌకర్యవంతంగా ఉంటేటట్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డు
### పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ శాంతికుమారి



**జోగిపేట, జనవరి 21,ప్రభాతవార్త:** అర్హులైన ప్రతీ ఒక్కరికీ రేషన్‌కార్డులతోపాటు ప్రభుత్వం పథకాలు తప్పకుండా అందుతాయని పశు సంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ శాంతికుమారి అన్నారు. రాష్ట్రప్రభుత్వం కొత్తగా అమలు చేయబోతున్న నాలుగు పథకాలకు సంబంధించి నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా మంగళవారంనాడు జోగిపేటలోని ఒకటవ వార్డులో నిర్వహించిన వార్డు సమావేశానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వం అమలుచేయబోతున్న పథకాలకు సంబంధించి ఏలాంటి అపోహాలను ప్రజలు నమ్మొద్దని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా కులగణన సర్వే ఆధారంగానే రేషన్‌కార్డులు వస్తున్నాయని ప్రచారం జరుగుతుందని, ఇందులో వాస్తవంలేదని, గ్రామసభల్లో ఇచ్చే దరఖాస్తుల ఆధారంగా పథకాలకు అర్హుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. డిసిఎంఎస్ మాజీ రాష్ట్ర డైరెక్టర్ ఎస్.జగన్మోహన్‌రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అర్హులైన ప్రతీ ఒక్కరికీ పథకాలు అందజేస్తుందని,ఇందులో ఎలాంటి అనుమాలకు అవకాశం లేదన్నారు. సమావేశంలో మున్సిపల్ ఛైర్మెన్ గూడెం మల్లయ్య, వార్డు కౌన్సిలర్ డాకూరి శంకర్, కమీషనర్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. కాగా మండల పరిధిలోని అల్మాయిపేటలో ఏర్పాటు చేసిన గ్రామసభలో పాల్గొన్న అందోలు ఆర్డీవో పాండు మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేయబోతున్న ఇందిరమ్మ ఇండ్లు, రేషన్‌కార్డులు, రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయభరోసా పథకాలకు దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు.

## శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీకి ఆహ్వానం

**వర్గల్, జనవరి 21 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలోని శ్రీవిద్యాధరి క్షేత్రంలో ఫిబ్రవరి 3న జరుగనున్న శ్రీవసంత పంచమి మహోత్సవానికి ఆహ్వానపత్రికను మంగళవారం శ్రీగురుమదనానంద పీఠాధిపతి శ్రీ మాధవానంద సరస్వతి స్వామీజీకి ఆలయ కమిటీ సభ్యులు అందజేశారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**జోగిపేట, జనవరి 21, ప్రభాతవార్త:** అక్రమంగా లారీలో తరలిస్తున్న 250 క్వింటాళ్ల రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్లు ఎస్ఐ పాండు తెలిపారు. జోగిపేటలోని బసవేశ్వర విగ్రహం వద్ద లారీని తనిఖీ చేయగా బియ్యం ఉండటంతో స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తరలించి సివిల్ సప్లై అధికారులకు సమాచారం ఇచ్చినట్లు ఆయన తెలిపారు. బియ్యాన్ని పరిశీలించిన సివిల్‌సప్లై అధికారులు బియ్యాన్ని నారాయణఖేడ్ గోదాంకు తరలించారు. హైదరాబాదు నుంచి ఈ బియ్యం అక్రమ రవాణా చేస్తున్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ బియ్యం అక్రమ రవాణా ఎవరు చేస్తున్నారన్న విషయమై వివరాలు ఇంకా పూర్తిగా తెలియరాలేదని తెలిసింది.

## ఇప్పెపల్లిలో చెరుకు తోట దగ్ధం
### -రూ. 50 లక్షల ఆస్తి నష్టం

**జహీరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** మొగుడంపల్లి మండలంలోని ఇప్పపల్లి గ్రామంలో మంగళవారం గ్రామానికి చెందిన రైతులు 40 ఎకరాల్లో సాగు చేసుకుంటున్న చెరుకు తోట కాలిపోయింది. బాధితులు, గ్రామస్థుల కథనం ప్రకారం...విద్యుత్ షాట్ సర్క్యూట్ మూలంగానే గ్రామానికి చెందిన బేగరి పెంటప్ప, బేగరి సుభాష్, బేగరి జైపాల్, ఎండి జబ్బర్ షఫీ జమీర్, అశోక్‌రెడ్డిలతో పాటు మరి కొందరు రైతులు సాగు చేసుకుంటున్న 40 ఎకరాల్లోని చెరుకు పంట పూర్తిగా కాలిబూడిదయింది. చెరుకు తోట కాలిపోతోందన్న విషయం తెలుసుకున్న జహీరాబాద్ ఫైర్ స్టేషన్ అధికారులుగ్రామానికి చేరుకుని మంటలను అదుపు చేశారు. అప్పటికిప 50 లక్షల రూపాయల విలువైన చెరుకు తోట కాలిపోయిందన్నారు.



చెరుకు తోట కాలిపోతున్న దృశ్యం


మాందాపూర్‌లో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

# గ్రామసభ రసాబాస

**చిన్నశంకరంపేట, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధి తుర్కల మాందాపూర్‌లో ఎంపీడీవో దామోదర్, మండల ప్రత్యేక అధికారి వెంకటయ్య ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన గ్రామసభ రసాబాసగా మారింది. ఇండ్లు ఉన్నవారి పేర్లు మళ్లీ అధికారులు జాబితాలో ఎలా నమోదు చేశారని అధికారులను గ్రామస్తులు నిలదీశారు. ఉపాధిహామి పనులకు రానివారి పేర్లు కూడ నమోదు చేశారని అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో రామాయంపేట ఎస్ఐ వెంకట రాజాగౌడ్, ఎస్ఐ నారాయణగౌడ్, ఏఎస్ఐ లక్ష్మణ్‌లు వివాదాన్ని అదుపుచేసే ప్రయత్నం చేశారు. గ్రామసభ ఉద్రిక్తతల నడుమ సాగింది. చందా పూర్‌లో తహసీల్దార్ మన్నన్, ఆయాగ్రామాలలో ప్రత్యేక అధికారులు గ్రామ సభను నిర్వహించారు.

## నర్సాపూర్ మున్సిపల్ పరిధిలో వార్డు సభలు


11 వార్డు సభలో పాల్గొన్న కౌన్సిలర్ గోద రాజెందర్ తదితరులు

**నర్సాపూర్ జనవరి 21. ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా మంగళవారం నర్సాపూర్ పట్టణ పురపాలక సంఘం పరిధిలోని 1వ, 3వ,4వ, 11వ వార్డుల్లో అధికారులు వార్డుసభలు నిర్వహించారు. ఈ మేరకు నర్సాపూర్ పురపాలక పరిధిలోని 1వ వార్డులో మున్సిపల్‌చైర్మన్ దుర్గప్పగారి అశోక్‌గౌడ్ అధ్యక్షతన వార్డుసభ నిర్వహించగా 3వ వార్డులో కౌన్సిలర్ ఇస్రత్ సిద్దిక, 4వ వార్డులో కౌన్సిలర్ ఎరుకల యాదగిరి, 11వ లో గోద రాజేందర్ కౌన్సిలర్ల అధ్యక్షతన వార్డు సభలు నిర్వహించడం జరిగింది. గ్రామసభలో ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల జాబితా వివరాలు చదివి వినిపించారు. జాబితాలో పేర్లులేని అర్హత కలిగిన వారు వార్డుసభలో లేదా పురపాలక సంఘం కార్యాలయంలో కొత్త రేషన్ కార్డు లేదా రేషన్ కార్డులో చేర్పులు, ఇందిరమ్మ ఇండ్లకు నేరుగా దరఖాస్తు చేసుకోవచ్చునని మున్సిపల్ కమిషనర్ రామకృష్ణారావు చెప్పారు. అయితే నేడు(బుధవారం) 6, 8, 10, 13 వార్డుల్లో వార్డు సభలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ వార్డుల సభలలో మున్సిపల్ కమిషనర్ పి.రామకృష్ణ రావు,మేనేజర్ వి మధుసూదన్, వార్డు అధికారులు, మున్సిపల్ సిబ్బంది వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

### మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్


ప్రజాపాలనలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ తదితరులు

**నర్సాపూర్, జనవరి 21, ప్రభాతవార్త :** పేదలై అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అన్ని అందుతాయని నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గప్ప గారి అశోక్‌గౌడ్ అన్నారు. మంగళవారం నర్సాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు హన్మంతాపూర్ లోనిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో గ్రామ సభను నిర్వహించారు. ఈ గ్రామ సభలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ అశోక్‌గౌడ్ మాట్లాడుతూ అర్హులైన పేదలు ఇండ్లు లేనివారికి ఇండ్లు, రేషన్‌కార్డుల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తులు సభలో సమర్పించినట్లయితే అధికారులు విచారించి నూతనంగా రేషన్ కార్డులు ఇండ్ల మంజూరు చేయించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ మేరకు ఈ గ్రామ సభలో పలువురు నూతన రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తులు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ మధుసూదన్, వార్డ్ ఆఫీసర్లు రాజు, రంజిత్, జవాన్,అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## ఆందోళన వద్దు గ్రామంలోనే ఈకెవైసి


గ్రామస్తులతో మాట్లాడుతున్న కాంగ్రెస్ నేత కలాల్ రాజు గౌడ్

**పటాన్‌చెరు, జనవరి 21, ప్రభాతవార్త:** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన 500కే మహిళలకు గ్యాస్ పథకంలో ఎంపికైన మహిళలు ఈ కేవైసీ కోసం గ్యాస్ ఏజెన్సీ నర్సాపూర్లో ఉండడంవల్ల ఈ కేవైసీ అక్కడే చేయించుకోవాలని తెలిసి ఆందోళన పడుతుండడంతో విషయం తెలిసిన కాంగ్రెస్ పార్టీ మండల వైస్ ప్రెసిడెంట్ కలాల్ రాజుగౌడ్ నర్సాపూర్‌లో ఉన్న హెచ్పీ గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి ఈ కేవైసీ గ్రామం లోనే చేయాలని అడగగా అందుకు గ్యాస్ ఏజెన్సీ నిర్వాహకులు త్వరలోనే మాదారం గ్రామంలోని ఈ కేవైసీ పనులు చేస్తామని హామీ ఇవ్వడంతో గ్యాస్ ఏజెన్సీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా కలాల్ రాజు గౌడ్ మాట్లాడుతూ మహిళలు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని నర్సాపూర్ కు వెళ్లవలసిన పనిలేదని త్వరలోనే గ్రామంలోనే ఈ కేవైసీ పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు తమ సమస్యను అర్థం చేసుకొని గ్రామంలోని పీకేవైసీ పనులు పూర్తి చేస్తామని చెప్పడంతో గ్రామస్తులు కలాల్ రాజు గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## సిఎం కప్ టోర్నమెంట్ ఏర్పాట్లు పరిశీలించిన కాంగ్రెస్ నాయకుల

**నర్సాపూర్, జనవరి 21, ప్రభాతవార్త :** కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈనెల 26 నుండి నర్సాపూర్ పట్టణంలో ప్రారంభం కానున్న సీఎం కప్ టోర్నమెంట్ నర్సాపూర్ ప్రభుత్వ జూనియర్ కాలేజ్ మైదానంలో నిర్వహిస్తున్నారు.ఈ మేరకు మంగళవారం కాంగ్రెస్ నాయకులు సీఎం కప్ టోర్నమెంట్ నిర్వహించే పిచ్, క్రీడా ప్రాంగణాన్ని పరిశీలించారు. ఈ ప్రాంగణంలో జరుగుతున్న పనులను పరిశీలించి పనులు చేస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలను ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రిజ్వాన్, టౌన్ వర్కింగ్ ప్రెసిడెంట్ రషీద్, మండల మైనార్టీ అధ్యక్షులు అజ్మత్, మాజీ ఏఎంసి డైరెక్టర్ సాగర్, నాయకులు నరేందర్ రెడ్డి అశోక్, ఇస్మాయిల్, జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ రియాజ్ అలీ, జిల్లా యూత్ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ సయ్యద్ అల్తాఫ్, ఎన్ఎస్‌యుఐ జిల్లా ప్రధాన కార్యదర్శి వలి, సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

### గ్రామసభలో ఎమ్మెల్యే సునీతారెడ్డి ఫొటో లేదంటూ

# అడిషనల్ కలెక్టర్‌తో బిఆర్ఎస్ నేతల వాగ్వాదం

**నర్సాపూర్ జనవరి 21. ప్రభాతవార్త :**
రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేసట్టిన ప్రజా సంక్షేమ పథకాల లబ్దిదారుల ఎంపికకు నిర్వహించనున్న ప్రజా పాలన గ్రామసభలు మంగళవారం నుంచి ప్రారంభమయ్యాయి, ఈమేరకు నర్సాపూర్ మండలపరిధిలోని తుల్జారాంపేట్ గ్రామంలో ప్రజా పాలన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అడిషనల్ కలెక్టర్ నాగేష్ హాజరయ్యారు. ప్రజాపాలన కార్యక్రమం కొనసాగుతుండగానే బిఆర్ ఎస్ పార్టీ మాజీ జెడ్పిటిసి భాబ్యానాయక్, తుల్జారాంపేట్ మాజీ సర్పంచ్ సామ్యానాయక్, ఉమ్లానాయక్ తదితరులు ఈ ప్రజాపాలన కార్యక్రమంలో ఎమ్మెల్యే సునీతారెడ్డి ఫొటోలేదని అడిషనల్ కలెక్టర్ నాగేష్‌తో వాగ్వాదానికి దిగారు. స్థానిక ఎమ్మెల్యే సునీతారెడ్డి ఫొటో ఎందుకు లేదని అధికారులను నిలదీశారు. ఈ మేరకు ప్రభుత్వానికి అధికారులు వత్తాసు పలుకుతున్నారని విచారం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా అడిషనల్ జిల్లా కలెక్టర్ నాగేశ్ ఈ కార్యక్రమాన్ని సజావుగా సాగనియ్యండని కోరారు. అనంతరం టిఆర్ఎస్ నాయకులు అడిషనల్ కలెక్టర్ నాగేష్‌కు ఒక మెమోరండం సమర్పించారు. ఈ వివాదం సద్దుమణిగిన అనంతరం ప్రజా పాలన కార్యక్రమం కొనసాగగా అర్హులైన అభ్యర్థుల నుండి అధికారులు దరఖాస్తులు తీసుకున్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి శ్రీనివాసరావు, ఆర్డీవో మైపాల్, మండల తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో మధులత, మండల వ్యవసాయ అధికారి దీపిక తదితర అధికారులతో పాటు టిఆర్ఎస్ నాయకులు మాజీ జెడ్పిటిసి బాభ్యానాయక్, మాజీ సర్పంచ్‌లు సామ్యనాయక్, ఉమ్లానాయక్, రాజు, భాస్కర్, టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.


ఎమ్మెల్యే ఫోటో లేదంటూ అడిషనల్ కలెక్టర్ నాగేశ్‌కు మెమోరాండం టిఆర్ఎస్ నాయకులు

# ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్లను అమలు చేయాలి

### ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య

**సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 21,ప్రభాతవార్త:**
సంగారెడ్డి జిల్లాలోని ఓడిఎఫ్ ఫ్యాక్టరీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు పై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమీక్షా సమావేశానికి తెలంగాణ రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య ముఖ్య అతిథిగా, గౌరవ అతిథులుగా కమిషన్ సభ్యులు జిల్లా శంకర్ రాంబాబు నాయక్, పాల్గొన్నారు. ఎస్సీ ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల రిజర్వేషన్లను కచ్చితంగా అమలు చేయాలని ఆదేశం చారు. ఉద్యోగుల నుంచి ఏవైనా ఫిర్యాదుల వస్తే వాటిపై సమగ్ర విచారణ చేపట్టాలని ,రిజర్వేషన్ల అమలు పర్యవేక్షణ కోసం ప్రత్యేక బృందాలను నియమించాలని , ఫ్యాక్టరీ యాజమాన్యానికి పలు సూచనలు చేశారు . ఫ్యాక్టరీ యాజమాన్యం, ఉద్యోగ సంఘాలు కలిసి సమన్వయంతో పనిచేసి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు.ఉద్యోగుల సంక్షేమం,హక్కుల పరిరక్షణ కోసం కమిటీ ఏర్పాటు చేయడం,ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు తగిన ప్రాధాన్యం ఇవ్వడం వంటి అంశాలను ప్రాధాన్యంగా పరిగణించాలని తెలిపారు.ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు సంబంధించి రూల్ ఆఫ్ రిజర్వేషన్ అమలు , ఉద్యోగులు ప్రధానంగా ప్రమోషన్లలో రిజర్వేషన్లు అమలు కాకపోవడం , పదోన్నతులలో జాప్యం, ఎస్ సి ,ఎస్ టి ల కేటాయించిన హక్కులు, అవకాశాలు పూర్తి స్థాయిలో అందడం లేదని, తక్షణ చర్యలు తీసుకోవాలని ,సమన్వయం లేకపోవడం వంటి సమస్యలను ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు కమిషన్ దృష్టికి తీసుకువచ్చారు. . చైర్మన్ బక్కి వెంకటయ్య ,కమిషన్ సభ్యులు ఉద్యోగులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సమీక్ష సమావేశం ఓడిఎఫ్ సీజీఎం ఎస్.ఎస్. ప్రసాద్, జీఎం హెచ్.ఆర్. విజయ దత్తు, ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల అసోసియేషన్ సభ్యులు, ఓడిఫ్ ఫ్యాక్టరీ ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సీ, ఎస్టీ కమిషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య


నూతనంగా ఎన్నికైన సంగారెడ్డి పట్టణ కార్యవర్గం

## నాయీ బ్రాహ్మణులు రాజకీయంగా రాణించాలి

### రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్

**సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 21, ప్రభాతవార్త:** నాయీ బ్రాహ్మణులు రాజకీయాల్లో రాణించాలని తెలంగాణ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం నాయీబ్రాహ్మణ సేవా సంఘం సంగారెడ్డి పట్టణ కమిటీ నూతన కార్యవర్గ ప్రమాణస్వీకారం జిల్లా కేంద్రంలోని జడ్పీ సమావేశ మందిరంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పాల్వాయి శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ నాయీ బ్రాహ్మణులు అధిక సంఖ్యలోఉన్నా రాజకీయంగా అభివృద్ధి సాధించలేదన్నారు. ఐకమత్యంతోనే అభివృద్ధి సాధించగలమని పిలుపునిచ్చారు. అనంతరం సంగారెడ్డి పట్టణ నూతన కార్యవర్గమును ఎన్నుకున్నారు అధ్యక్షులు లకుడారం మాణిక్ ప్రభు, పట్టణ గౌరవ అధ్యక్షులుగా దత్తాత్రేయ, వర్కింగ్ ప్రెసిడెంట్ గా సాయినాథ్, ప్రధాన కార్యదర్శిగా శ్రీశైలం, ఉపాధ్యక్షులుగా రాంజోల్ ప్రభు, సహాయ కార్యదర్శిగా మురహరి, కోశాధికారిగా శేఖర్, ఉప కోశాధికారిగా స్వాగత్ ప్రభు, ప్రచార కార్యదర్శిగా కుమార్, సలహాదారులుగా పెంటయ్య, వీరభద్ర అంజయ్య, రామచందర్, దుర్గేష్, యూత్ గౌరవ అధ్యక్షులుగా ఆంజనేయులు, అధ్యక్షులుగా చరణ్, ప్రధాన కార్యదర్శిగా రాము, ఉప అధ్యక్షులు రాజు, సహాయ కార్యదర్శిగా సాయికిరణ్, హనుమంతు, కోసడకరి రాజు, ప్రచార కార్యదర్శిగా నితిన్ లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు రమేష్, శ్రీహరి, రాష్ట్ర మహిళ అధ్యక్షురాలు ఆకాశావేణి, జిల్లా అధ్యక్షులు మామిళ్ళ నాగభూషణం ప్రధాన కార్యదర్శి రాజారామ్ కోశాధికారి సత్యం, సంగారెడ్డి డివిజన్ అధ్యక్షులు చేర్యాల ఆంజనేయులు, వీరన్న, జిల్లా మహిళ అధ్యక్షురాలు అనసూయ, జిల్లా యువజన అధ్యక్షులు మరేపల్లి నర్సింహులు, నాయకులు సంగమేష్, రాజు, నిరంజన్, శ్రీనివాస్, మోహన్ పాల్గొన్నారు.

## టిపియుఎస్ క్యాలెండర్ ఆవిష్కరణ

**అత్తాపూర్ జనవరి 21,ప్రభాతవార్త :**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సం ఘం(టిపియుఎస్) రాజేంద్రనగర్ మండలశాఖ గోడ క్యాలెండర్, టేబుల్ క్యాలెండర్లను తపస్ రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండల అధ్యక్షులు మద గని బాలకృష్ణ, ప్రధాన కార్యదర్శి గుంజరి బాలకృష్ణ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి శంకర్ రాథోడ్ చేతుల మీదుగా మండల విద్యా వనరుల కేంద్రం రాజేంద్రనగర్‌లో ఆవిష్కరించారు.అదేవిధంగా 2025 తపస్ నూతన డైరీ ని ఎంఈఓ గారికి అందించారు. ఈ కార్యక్రమంలో తపస్ మండల బాధ్యులు మండల మహిళా కన్వీనర్ ముద్దం. విజయమ్మ,మండల ఉపాధ్యక్షురాలు బి. నాగరాణి, మండల కోశాధికారి ఆవుల అనీల్,మండల కార్యదర్శి ఎంపి రాజు మరియు మండల సిఆర్పీలు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ పాల్గొన్నారు.

## కెటిఆర్‌కు పగలే చుక్కలు చూపిస్తాం..!

**షాద్‌నగర్, జనవరి 21, ప్రభాతవార్త:**
రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి సర్కార్ చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు చూసి ఓర్వలేక రైతుల్లో ప్రజాదరణ కోల్పోతామని అభద్రతతో ప్రతిపక్ష బిఆర్ఎస్‌పార్టీ రైతులపై మొసలికన్నీరు కారుస్తుందని రంగారెడ్డిజిల్లా షాద్‌నగర్ మార్కెట్‌కమిటీ వైస్‌చైర్మన్ మహమ్మద్ అలీఖాన్‌బాబర్, గిరి జనవిభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ రఘునాయక్‌లు విమర్శించారు. మంగళ వారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ రైతు రుణమాఫీ ఇచ్చిన రేవంత్ సర్కార్ ప్రాబల్యం వల్ల బిఆర్ఎస్ అభద్రతాభావంలో పడిందని, ఆలోటు పూడ్చుకునేందుకు కెటిఆర్, హరీష్‌రావు డ్రామాలు చేస్తున్నారని ఆరోపిం చారు. బిఆర్ఎస్‌పాలనలో సబ్సిడీలు ఎత్తివేసి, అదేవిధంగా నాసిరకమైన ప్రాజెక్టులుకట్టి వారి జీవితాలతో చెలగాటమాడారని, వారి పుణ్యాన రైతులు గత ఏడాది ఆత్మహత్య చేసుకున్నారని కాంగ్రెస్ నాయకులు దుమ్మెత్తి పోశారు. బిఆర్ఎస్ బూటకపు కమిటీలను ప్రజలు నమ్మబోరని స్పష్టంచేశారు. రేవంత్‌రెడ్డిసర్కార్ కెటిఆర్‌కు పగలేచుక్కలు చూపిస్తుందని అన్నారు.

గతంలో రాష్ట్ర అభివృద్ధిపేరిట విదేశాల్లో పర్యటించిన కెటిఆర్ ఇప్పుడు రేవంత్‌రెడ్డి విదేశాల్లో రాష్ట్ర అభివృద్ధికోసం పర్య టిస్తుంటే కళ్లల్లో నిప్పులు పోసుకుంటున్నారని అన్నారు. ఈమీడియా సమావేశంలో వీర్లపల్లి మహబూబ్, సయ్యద్ ఖదీర్, రమేష్, బచ్చలి నరేష్, శ్రీహరి గౌడ్, డైరెక్టర్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# రూ. 70 కోట్ల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన

**పటాన్‌చెరు, జనవరి 21,ప్రభాతవార్త:**
బొల్లారం మున్సిపల్ చరిత్రలోనే ఒకేరోజు 70 కోట్ల రూపాయల అభివృద్ధి పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలుచేయడం అదృష్టంగా భావిస్తున్నామని.. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహాయ సహకారాలతో బొల్లారం మున్సిపాలిటీని అన్ని రంగాల్లో ఆదర్శంగా తీర్చిదిద్దుతున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. ప్రజల అభివృద్ధి కోసం పార్టీలకు అతీతంగా పనిచేయడమే తనకు తెలుసునని.. అభివృద్ధిని అడ్డుకుంటే ప్రజలకు నష్టం చేకూర్చిన వాళ్లం అవుతామని వ్యాఖ్యానించారు.మంగళవారం బొల్లారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో 46 కోట్ల 50 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సిసి రోడ్లు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీల పనులకు శంకుస్థాపన చేశారు. పలుకాలనీలలో పూర్తయిన రోడ్లను ప్రారంభించారు.అనంతరం 26 కోట్ల 50లక్షల రూపాయలతో జలమండలి ద్వారా నిర్మించిన రిజర్వాయర్ల నుండి ఇంటింటికి మంచినీటి సరఫరా వ్యవస్థను ప్రారంభించడంతోపాటు పంప్‌హౌస్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బొల్లారం గ్రామపంచాయతీ నుండి మున్సిపాలిటీగా ఏర్పడిన అనంతరం పాలకమండలితో కలిసి ప్రణాళిక బద్ధంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పనులు చేయడం జరిగిందని తెలిపారు. దశాబ్దాలకాలంగా అపరిష్కృతంగా ఉన్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపించడం జరిగిందని తెలిపారు. 26 కోట్ల 50 లక్షల రూపాయలతో భారీ రిజర్వాయర్లు, పంప్ హౌస్ నిర్మించి ప్రతి ఇంటికి రక్షిత మంచినీరు అందించడం సంతోషకరంగా ఉందన్నారు. మున్సిపల్ పరిధిలో ఎక్కువ శాతం నిరుపేద మధ్యతరగతి ప్రజలు జీవిస్తున్నారని.. వారి ఆర్థిక అభివృద్ధికి సైతం సంపూర్ణ సహకార అందిస్తున్నామని తెలిపారు. ప్రతి కాలనీలో సిసిరోడ్లు, అంతర్గత మురుగునీటి కాలువలు, వీధి దీపాలు ఏర్పాటు చేయడంతో పాటు ప్రజల ఆహ్లాదం కోసం పార్కులు నిర్మించామని తెలిపారు. పార్టీలకు అతీతంగా ప్రతి వార్డు అభివృద్ధి చేయడం లక్ష్యంగా నిధులు కేటాయించామని తెలిపారు. అభివృద్ధి పనులను అడ్డుకుంటే ప్రజలు క్షమించరని తెలిపారు. భవిష్యత్తులోనూ బొల్లారం అభివృద్ధికి ఎల్లవేళలా అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో బొల్లారం మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బాల్ రెడ్డి, వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, నాయకులు హనుమంత్‌రెడ్డి, మున్సిపల్ కమిషనర్ మంగతాయారు, హెచ్ఎమ్‌డబ్ల్యూఎస్ జిఎం సుబ్బారాయుడు, స్థానిక కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి



బ్యాంక్ అధికారుల సమావేశంలో మాట్లాడుతున్న డిఎస్పి

## ఎటిఎంల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

### -బ్యాంక్ అధికారులకు డిఎస్పి, సిఐ సూచన

**జహీరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** దొంగతనాల నివారణకు బ్యాంక్‌లు, ఏటిఎంల వద్ద తగిన జాగ్రత్తలు తీసుకోవాలని డిఎస్పి రామ్మోహన్‌రెడ్డి సూచించారు. మంగళవారం పట్టణంలోని పోలీసు ఠాణా ఆవరణలో బ్యాంక్ అధికారులతో, ఏటిఎంలో డబ్బులు నింపే ఏజన్సీలతో ప్రత్యేకంగా సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా డిఎస్పి రామ్మోహన్ రెడ్డి, పట్టణ సిఐ శివలింగంలు మాట్లాడుతూ బ్యాంకులు, ఏటిఎంల వద్ద సెక్యూరిటీ మెలుకువలు,అలారం స్టిమ్ అవర్నెస్ గూర్చి వివరిస్తూ అనుమానిత వ్యక్తుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సిఐ శివలింగం, పట్టణ ఎస్ఐ కాశ్యనాథ్, రూరల్ ఎస్ఐ ప్రసాదరావు, కోహీర్ ఎస్ఐ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై పోలీసుల భద్రతా చర్యలు

**నర్సాపూర్, జనవరి 21, ప్రభాతవార్త :** నర్సాపూర్ పట్టణంలోని నేషనల్ హైవే 765 డి జాతీయ రహదారిలో గల మూలమలుపుల వద్ద నర్సాపూర్ పోలీసుల ఆధ్వర్యంలో ఎస్సై బి లింగం నేతృత్వంలో రోడ్డు భద్రతా చర్యలు చేపట్టారు. ఈ మేరకు నర్సాపూర్ పట్టణం ఎన్జీవో స్ కాలనీనికి వెళ్ళె రోడ్డు లో గల ప్రమాదకర మూలమలుపు వద్ద భద్రత చర్యలు చేపట్టడం జరిగింది. ఇటీవల ఈ రోడ్డులో బైకును లారీ ఢీకొనగా ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన పాఠకులకు తెలిసిందే. ఈ విషయమై నర్సాపూర్ పట్టణంలోని జాతీయ రహదారిపై వాహనాలు నిత్యం వేల సంఖ్యలో రాకపోకలు జరుగుతుంటాయని ఈ రోడ్డులో ఎన్నో ప్రమాదాలు జరిగి ప్రయాణికులు మృత్యువాత పడుతున్నరని పేర్కొంటు ఈ రోడ్డులో భద్రతా చర్యలో భాగంగా బారికేడ్లు స్పీడ్ బ్రేకర్లు ఏర్పాటు చేయాలని నర్సాపూర్ సిఐ జాన్ రెడ్డికి ఎస్సై లింగం లకు యువజన కాంగ్రెస్ నాయకులు సుధీర్ కుమార్ గౌడ్. ఎన్జీవోస్ కాలనీ వాసులు పిల్లి ఆనంద్ కుమార్ లతో పాటు పలువురు విన్నవించగా స్పందించిన సీఐ జాన్ రెడ్డి ఎస్ఐ లింగం లనర్సాపూర్ పట్టణంలోని ఎన్జీవో కాలనీ మూలమలుపు వద్ద భారీ కేడ్లను, రెడియం మార్క్ స్టిక్కర్లను వేయించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీసులు స్పందించి నర్సాపూర్ పట్టణంలోని రోడ్లలో భద్రతా చర్యలు చేపట్టి బారికేడ్లను,రేడియం స్టిక్కర్ల ను, సూచిక బోర్డులను ఏర్పాటు చేయడం పట్ల పలువురు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తూ సీఐ జాన్ రెడ్డికి, ఎస్సై లింగం కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ రహదారిలో ప్రమాదాలు అధికంగా జరుగుతున్న నేపథ్యంలో ఈ రోడ్డులోభద్రతా చర్యలు పోలీస్ విభాగం రహదారుల శాఖ సహకారంతో విజయవంతంగా చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ఎస్సై లింగం, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి సుధీర్ గౌడ్, మూడో వార్డు దావూద్ ఇబ్రహీం, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు హరీష్ వర్ధన్, గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి పథకం పేదలకు వరం

**మర్కుక్, జనవరి 21 (ప్రభాతవార్త):** సిఎం సహాయనిధి పథకం పేద ప్రజలకు ఆర్థిక భరోసా అందిస్తూ వరంలా మారిందని ఎంపిటిసిల ఫోరం మండల మాజీ అధ్యక్షుడు కృష్ణయాదవ్ అన్నారు. మండల పరిధిలోని దామరకుంట గ్రామానికి చెందిన ఎండి.మౌలానా, చాకలి రాములమ్మలకు ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా మంజూరైన చెక్కులను మంగళవారం లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణయాదవ్ మాట్లాడుతూ సిఎం సహాయనిధి పథకం ద్వారా ఎండి.మౌలానాకు రూ.19,500, చాకలి రాములమ్మకు రూ.20వేల చెక్కులను అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక తాజా మాజీసర్పంచ్ గాయత్రి బాల్‌నర్సయ్య, మాజీ ఉపసర్పంచ్ ఆంజనేయులు, నాయకులు చంద్రం, లబ్ధిదారులు ఉన్నారు.

## పాలిటెక్నిక్‌లో ఉమ్మడి జిల్లా గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్

**గజ్వేల్ టౌన్, జనవరి 21 (ప్రభాతవార్త):** గజ్వేల్ ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కళాశాలలో ఈనెల 23 నుండి 24వ తేదీ వరకు ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయి గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారావు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి మెదక్ జిల్లా స్థాయిలో నిర్వహించే ఈ ఆటల పోటీలలో 15 ప్రభుత్వ,ప్రైవేట్ పాలిటెక్నిక్ కళాశాలల విద్యార్థులు సుమారు 1200 మంది పాల్గొననున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పురుషోత్తంరెడ్డి, మాజీ ఎమ్మెల్యే తూంకుంట నర్సా రెడ్డి, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, గజ్వేల్ ఏఎంసి చైర్మన్ వంటేరు నరేందర్‌రెడ్డిలు హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.

## గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలి

**కొమురవెల్లి, జనవరి 21, ప్రభాతవార్త :** గ్రామాలలో గోపాలమిత్ర సేవలను వినియోగించుకోవాలని పశువైద్యాధికారి నితిన్ కోరారు. మండల పరిధిలోని తపాస్‌పల్లిలో మంగళవారం పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్ ఆధ్వర్యంతో పశుసంవర్ధక శాఖ సాంకేతిక సహకారంతో ఉచిత గర్భకోశ వాధ్యుల చికిత్స శిబిరం నిర్వహించారు. శిబిరంలో 60 పశువులకు డాక్టర్ నితిన్ గర్భకోశ వ్యాధుల నిర్ధారణలు చేసి మందులు పంపిణీ చేశారు. 50 దూడలకు నట్టల నివారణ మందులు పంపిణీ చేశారు. ఉచిత పశువైద్యా శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ సూపర్‌వైజర్ జైపాల్‌రెడ్డి, జేవీవో ఎస్‌డి పాషా, గోపాల మిత్రులు వెంకట్‌రెడ్డి, సాయిలు, రాములు, కనకమురళి, విజయ పాల కేంద్రం అధ్యక్షులు సిద్దులు, డైరెక్టర్లు, పాడి రైతులు పాల్గొన్నారు.

## తెలంగాణ సగర సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

**రామాయంపేట మున్సిపాలిటీ, జనవరి 21, ప్రభాతవార్త :** మండల పరిధిలోని అక్కన్నపేటలో తెలంగాణ సగర సంఘం 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం నాడు సగర సంఘం జిల్లా అధ్యక్షుడు సందిల సాయిలు సగర, జిల్లా ప్రధాన కార్యదర్శి మర్కు నగేష్ సగరల ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో జిల్లావ్యాప్తంగా సగరులు ఉన్న ప్రతి గ్రామంలో సగరులు పోటీ చేయాలని పిలుపునిచ్చారు. సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర నేతృత్వంలో స్థానిక సంస్థలలో పోటీ చేసే సగర అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేస్తామన్నారు. అక్కన్నపేట గ్రామ సగర సంఘం అధ్యక్షుడు వగ్గు కృష్ణ సగర ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా సగర యువజన సంఘం ప్రధాన కార్యదర్శి వగ్గు శ్రీకాంత్ (చింటూ) సగర, స్థానిక సంఘ సభ్యులు స్వామి సగర, శ్రీను సగర, నాగులు సగర, బాలరాజు సగర, పవన్ సగర, ప్రశాంత్ సగర, క్రాంతి సగర, సాయి సగర, వంశీ సగరతో పాటు పలువురు పాల్గొన్నారు.

## సంగారెడ్డిలో పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సంగారెడ్డి మున్సిపాలిటీ జనవరి 21, ప్రభాతవార్త :** 35 సంవత్సరాల తర్వాత పూర్వ విద్యార్థులు మంగళవారం సంగారెడ్డి లోని ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించుకున్నారు.పుల్కల్ మండలం ముదిమాణిక్యం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన1989=90 బ్యాచ్ పదవ తరగతి పూర్వవిద్యార్థిని విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమం నిర్వహించుకొని, అలనాటి ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించుకున్నారు. అలనాటి ఉపాధ్యాయులు నలుగురు, విద్యార్థులు ఆరుగురు మరణించినందున వారికి 2 నిమిషాలు మోనం పాటించి వారికి నివాళులు అర్పించారు. పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటూ గురువులకు, విద్యార్థులకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. వాళ్ళ దగ్గర చదువుకొని, ఉన్నత స్థాయిలో ఉన్నవారిని చూస్తూ ఉపాధ్యాయ గర్వపడ్డారు.


ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు


గ్రామ సభలో పాల్గొన్న అధికారులు తదితరులు

## అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు

**ధూళిమిట్ట, జనవరి 21,ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయని కాంగ్రెస్ జనగామ జిల్లా యూత్ వైస్ ప్రెసిడెంట్ చెట్కూరి కమలాకర్‌యాదవ్ అన్నారు. మంగళవారం మండలంలోని జాలపల్లి గ్రామంలో రైతుభరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు సంబంధించి అర్హులను ఎంపిక చేసేందుకు ఏర్పాటు చేసిన గ్రామసభలో మాజీ జడ్పీటీసి గిరికొండల్‌రెడ్డి, కాంగ్రెస్ నేత కమలాకర్‌తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమలాకర్ మాట్లాడుతూఎంపిక చేసినలబ్ధిదారుల వివరాలను గ్రామసభలో తెలిపారు. లిస్టులో పేర్లు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఈ పథకాలు అందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ గౌసుద్దీన్, ఎంపివో వీరరాజు, ఆర్ఐ రవీందర్, ఏఈవో రాధిక, పంచాయతి కార్యదర్శి శ్రీనివాస్, బిఎల్‌వో, ఆశావర్కర్, ఫీల్డ్ అసిస్టెంట్, పీఏసీఎస్ డైరెక్టర్ నారోజు శ్రీనివాస్, గ్రామశాఖ అధ్యక్షుడు బందారం సాగర్‌గౌడ్,ఇందిరమ్మ కమిటీసభ్యులు వెంకటేష్‌యాదవ్, పోతన చక్రపాణి, గొట్టం సాంబరెడ్డి, నాగులపల్లి భాను, సచిన్‌యాదవ్, పోతిరెడ్డి రమేష్, మైనార్టీ అధ్యక్షుడు ఎండి అసమోద్దీన్, జక్కుస్వామి, సిద్ది రాంరెడ్డి, గంగుల యాదగిరి, రమేష్, పట్టిపల్లి అశోక్, యాసరేని బాలయ్య, పోతిరెడ్డి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదల సంక్షేమానికి ప్రభుత్వం కృషి : అత్తు


మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అత్తు

**సిద్దిపేట అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త :** అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలను అందిస్తుందని కాంగ్రెస్‌పార్టీ పట్టణ అధ్యక్షులు ఎం.డి.ఇమామ్(అత్తు) అన్నారు. సిద్దిపేట మున్సిపల్‌పరిధిలోని 9వ వార్డులో మున్సిపల్ చైర్మన్ మంజుల, కమిషనర్ అశ్రిత్‌కుమార్, ఎండి.ఇమామ్ వార్డుసభను ప్రారంభించారు. ఈసందర్భంగా ఎండి.ఇమామ్ మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కారు ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి తీరుతుందన్నారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సర్కార్‌కు ప్రతి ఒక్కరూ పార్టీలకు అతీతంగా సహకరించాలన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి పేర్లు రాకుంటే అధికారులకు మరో దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రతిపక్ష పార్టీ నాయకల మాటలు నిమ్మి లిస్టులో పేరు రానంత మాత్ర ఆందోళన చెందాల్సిన అవసరం లేదని సంక్షేమ పథకాల కొనసాగింపు నిరంతరం జరుగుతుందన్నారు. పేదల సంక్షేమానికి కృషి చేస్తున్న సర్కారును చూసి బిఆర్ఎస్ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నారని తెలిపారు. దరఖాస్తు చేయని వారు వార్డులలో మూడు రోజుల పాటు నిర్వహించే సభలలో దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో మధు, అఖిల్, ఫయాజ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి


లబ్ధిదారుని నుండి దరఖాస్తు తీసుకుంటున్న సారిక శ్రీనివాస్‌రెడ్డి

**గజ్వేల్, జనవరి 21 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుండి నాలుగు ప్రభుత్వపథకాలను అమలు చేస్తున్నారని, కాంగ్రెస్ ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఆ పార్టీ సీనియర్ నాయకురాలు ఊడెం సారిక శ్రీనివాస్‌రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో పాల్గొన్న అనంతరం ఆమె మాట్లాడుతూ గత పది సంవత్సరాల నుండి ఏనాడు పేదలకు రేషన్‌కార్డు మంజూరు చేయలేదని, రేవంత్‌రెడ్డి వచ్చిన సంవత్సర కాలంలోనే పేదలకు రేషన్ కార్డులు అందించడం బృహత్తర కార్యక్రమం అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులను అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుండు లక్ష్మణ్, పెర్క నాగరాజు, పొద్దుటూరి వేణు, రఫీక్ తదితరులు పాల్గొన్నారు.

## సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీలేదు

**-కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మి కనకయ్య**


మాట్లాడుతున్న వరలక్ష్మికనకయ్య

**గజ్వేల్, జనవరి 21 (ప్రభాతవార్త):** సంవత్సర కాలంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీలేదని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్‌లోని 3వ వార్డు కౌన్సిలర్ మర్కంటి వరలక్ష్మికనకయ్య విమర్శించారు. మంగళవారం ప్రజ్ఞాపూర్‌లోని 3వ వార్డులో నిర్వహించిన గ్రామసభలో మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అందించాలని అధికారులకు సూచించారు. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు విషయంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. అడ్డగోలు హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని నిలబెట్టలేదని, అదే కెసిఆర్ ప్రభుత్వంలో ప్రజల పక్షాన ఉండి ప్రజలకు ఎంతో ఉపయోగపడే పనులు చేశామన్నారు. రైతులకు రైతుబంధు, రైతుబీమా, సంక్షేమ పథకాలను ఇప్పటికీ ప్రజల గుండెల్లో ఉన్నాయని, అలాగే కాంగ్రెస్ పార్టీ 13 నెలలు కావస్తున్నా ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదని, ఇప్పటికైనా సంక్షేమ పథకాలను అర్హులైన వారికి అందేలా చూడాలన్నారు.

## అన్నదాన పథకానికి రూ.లక్ష 116 అందజేత

**కొమురవెల్లి, జనవరి 21, ప్రభాతవార్త :** శ్రీకొమురవెల్లి మల్లికార్జున స్వామి నిత్య ప్రసాద వితరణకు హైదారాబాద్‌కు చెందిన రాగం సంజయ్ యాదవ్, రాగం జంగయ్యయాదవ్ రూ.1,00,116 విరాళం చెల్లించి అన్నదాన పథకంలో మహారాజ పోషకులుగా మంగళవారం సభ్యత్వం తీసుకున్నారు. ఈవో రామాంజనేయులు చేతుల మీదుగా రశీదు అందించారు. కార్యక్రమంలో ఆలయ ప్రధాన అర్చకులు మహాదేవుని మల్లికార్జున్, రాగం శంకర్ యాదవ్, బొల్లారం జగదీష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.


విరాళం ప్రకటించి సభ్యత్వం తీసుకుంటున్న రాగం సంజయ్ యాదవ్, రాగం జంగయ్య యాదవ్

# అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించాలి

**మున్సిపల్ చైర్మన్ రాజమౌళి**


3వ వార్డులో దరఖాస్తు తీసుకుంటున్న మున్సిపల్ చైర్మన్ రాజమౌళి

**గజ్వేల్, జనవరి 21 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి ఒక్క సంక్షేమ పథకం అర్హులైనవారికి అందించాలని గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి పేర్కొన్నారు. మంగళవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్లు, రేషన్‌కార్డు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ సందర్భంగా మొదటి రోజు గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 1వ వార్డు కోటమైసమ్మ గుడి వద్ద ఉన్న చాకలి ఐలమ్మ భవనంలో, 2వ వార్డు క్యాసారం వార్డు ఆఫీస్, 3వ వార్డు పోచమ్మ గుడి, 4వ వార్డు బాలుర ఉన్నత పాఠశాల ప్రజ్ఞాపూర్, 5వ వార్డు ముట్రాజ్‌పల్లి వార్డు ఆఫీస్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ఎన్.సి.రాజమౌళి పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 13 నెలలు కావస్తున్నా పేదలకు చేసిందేమీలేద న్నారు. నూతనంగా రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లను అర్హులైన వారందరికీ అందించేలా చూడాలని అధికారులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి ఏ ఒక్క హామీని నిలబెట్టుకోలేదన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధియే ఉందన్నారు. అధికారులు పార్టీ లకతీతంగా లబ్ధిదారులను గుర్తించి ఎంపిక చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కమిషనర్ గోల్కొండ నర్సయ్య మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన గ్రామ సభలు మొదటి రోజు విజయవంతం అయ్యాయని అన్నారు. మంగళవారం నిర్వహించిన గ్రామ సభలలో 1093 దరఖాస్తులు వచ్చాయన్నారు. అదేవిధంగా ప్రతి రోజు 5 వార్డులలో గ్రామ సభలు నిర్వహిస్తామని, ఈ సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ గాడిపల్లి భాస్కర్, 1,2,3,4,5 వార్డుల కౌన్సిలర్లు బొగ్గుల చందు, బాలమణి, మర్కంటి వరలక్ష్మి కనకయ్య, పంబాల అర్చనశివకుమార్, శీర్ల శ్యామల మల్లేశం, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి షరీఫ్, కాంగ్రెస్ పట్టణ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఊడెం శ్రీనివాస్‌రెడ్డి, గుండు లక్ష్మణ్, పెర్క నాగరాజు, కొనమైన పావని కన్నాయాదవ్, షహనాజ్, కొల్లూరి సత్యం, మామిడి సురేష్‌గౌడ్, కుర్రె కరుణాకర్‌రెడ్డి, మల్లేశం, కాంగ్రెస్ మైనార్టీ నాయకుడు అజ్గర్, మల్లారెడ్డి, కప్ప భాస్కర్, సయ్యద్ బాబా, అరుణ్, కన్నాయాదవ్, కొండల్‌రెడ్డి పాల్గొన్నారు.


ఎమ్మార్పీఎస్ మండల కమిటీ

## మండల ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ నియామకం

**కొమురవెల్లి, జనవరి 21, ప్రభాతవార్త :** ఎమ్మార్పీఎస్ జాతీయ అధ్యక్షులు మంద కృష్ణమాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మండల నూతన కమిటీని మంగళవారం నియమించారు.ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడిగా రజనీకాంత్, ఉపాధ్యక్షులుగా లింగపల్లి సురేష్, దండు శ్రీనివాస్, అధికార ప్రతినిధిగా లింగపల్లి శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా ములుగు నర్సింహులును నియమించారు. సహాయ కార్యదర్శులుగా మకిలి నవీన్, రాజు, కొమ్మ భాను, కార్యవర్గ సభ్యులుగా చంచు నరేందర్, ములుగు శ్రీనివాస్‌లను నియమించారు. అలాగే గౌరవా సలహాదారులుగా లింగంపల్లి శ్రీనివాస్, ఎర్పుల మహేష్, చదరపల్లి నర్సింగరావులను నియమించారు.కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ ఇంచార్జి కొక్కండ రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి ప్రసాద్, గడిపె బాలనర్సయ్య, ధర్మరం వెంకన్న, ఎర్రోళ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ట్రస్మా జిల్లా కార్యదర్శిగా నరసింహారెడ్డి


నూతన పాలకవర్గాన్ని సత్కరిస్తున్న నాయకుల దృశ్యం

**హుస్నాబాద్ రూరల్, జనవరి21, ప్రభాతవార్త:** తెలంగాణ రిజిస్టర్డ్ స్కూల్స్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్(ట్రస్మా) సిద్దిపేట జిల్లా కార్యవర్గ సమా వేశం మంగళవారం పట్టణంలోని సర్ సివి రామణ్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జరిగింది. ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గాన్ని సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గోపాలపురం సుభాష్,రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర రాజేందర్‌ల ఆధ్వర్యంలో ఎన్నుకోగా నూతన అధ్యక్షునిగా హుస్నాబాద్‌కు చెందిన నాయిని నరసింహారెడ్డి, కార్యదర్శిగా సత్తు మహిపాల్‌రెడ్డి, కోశాధికారిగా శ్రీధర్‌రెడ్డిలు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి కాయిత నారాయణరెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా ఎన్నికైన నాయకులను శాలువాలతో సత్కరించారు.అనంతరం వారు మాట్లాడుతూ నిర్వహించిన ఎన్నిక రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి యాదగిరి ఆదేశాల మేరకు నిర్వహించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో సంఘం ఈసి మెంబర్ అంజయ్య,మండల కార్యదర్శి శైలేందర్,నాయకులు రవిందర్,విజయ్, సురేందర్‌రెడ్డి, శంకర్‌రెడ్డి,జగదీష్,సుధాకర్‌రెడ్డితో పాటు తదితరులు ఉన్నారు.

## మృతుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**గజ్వేల్ టౌన్, జనవరి 21 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం పిడిచెడ్ గ్రామానికి చెందిన బిజెపి కార్యకర్త బీనమైన కనకయ్య ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్యచేసుకున్నాడు.విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర నాయకుడు ఐటి సెల్ ఎరుపుల వెంకటరమణ, నాయకులు భాస్కర్‌రెడ్డి, బారు అరవింద్, వ్యాసబట్టు వేణు, నోముల మహేందర్, జూలకంటి ప్రభాకర్‌లు మంగళవారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు.

## విద్యార్థుల్లో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించేందుకు కృషి : మండల విద్యాధికారి కృష్ణ

**గజ్వేల్ టౌన్, జనవరి 21 (ప్రభాతవార్త):** గజ్వేల్ మండలం అహ్మదీపూర్ కాంప్లెక్స్ పరిధిలో ప్రాథమికస్థాయి పాఠశాల సముదాయ సమావేశం మంగళవారం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల విద్యాధికారి కృష్ణ మాట్లాడుతూ పాఠశాలల్లో విద్యార్థులలో అభ్యాసన సామర్థ్యాలను పెంపొందించే దిశగా అందరం కలిసికట్టుగా కృషి చేద్దామన్నారు. ప్రతిరోజు విద్యార్థుల హాజరు శాతం పెంచడానికిగానూ ఎఫ్ఆర్ఎస్ కార్యక్రమం క్రమంగా అమలుచేయాలని కోరారు. విద్యార్థులలో విద్య లక్ష్యాలను సాధించడానికి ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమంలో భాగంగా సమీక్షలు నిర్వహించి వాటి అమలుకు కృషి చేయాలని అన్నారు. విద్యార్థులలో పఠన సామర్థ్యాలను సాధించడానికి వ్యూహాలను అనుసరించాలని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన అపార్ కార్డు ఆవశ్యకతను తెలుపుతూ ప్రతి విద్యార్థికి కార్డు ఉండేలా చూడాలని సూచించారు. మధ్యాహ్న భోజనం సమయంలో పలు జాగ్రత్తలు తీసుకోవాలని, బియ్యం నిల్వ ఉండే ప్రదేశం క్రిమికీటకాలు చేరకుండా చూడాలని సూచించారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ఉపాధ్యాయుడు హఫీజ్, ఆర్‌పిలు రవీందర్, లింగం, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలి : ఎస్ఐ

**కొమురవెల్లి, జనవరి 21, ప్రభాతవార్త:** జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని కిష్టంపేట, కొమురవెల్లిలో ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో యువకులకు, ప్రయాణీకులకు ట్రాఫిక్, రోడ్డు నిబంధనలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు, ట్రాఫిక్ నిబంధనలు పాటించి ప్రమాదాల నివారణకు సహకరించాలన్నారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ మద్యంతాగి వాహనం నడపడం నేరమన్నారు. ప్రతి వాహనదారుడు లైసెన్స్, బీమా సౌకర్యం కలిగి ఉండాలన్నారు.


మాచాపూరలో గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం

## మండలంలో గ్రామ సభలు

**చిన్నకోడూరు, జనవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్రప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులైన పేదలు సద్వినియోగం చేసుకోవాలని మాచాపూర్ ప్రత్యేక అధికారి ఎంపిడిఓ జనార్థన్ అన్నారు. మండల పరిధిలోని గోనెపల్లి, అల్లీపూర్, చౌడారం గ్రామాలలో మంగళవారం ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా, ఇందిరమ్మ అత్మీయభరోసా, రేషన్‌కార్డులు తదితర పథకాలపై ఆయా గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలకు మంజూరైన పథకాలను లబ్దిదారుల పేర్లను చదివి వినిపించారు. ఆయా కార్యక్రమాలలో ఆయా గ్రామాల తాజా మాజీ ప్రజాప్రతినిధులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, ప్రత్యేక అధికారులు జయలక్ష్మీ, సోమిరెడ్డి, జయదేవ్ అర్యా, గాజుల బాబు, పెండ్యాల అనితబాలయ్య, తాళ్లపల్లి స్వరూప ఎల్లయ్య, బండి పద్మ మల్లేశంగౌడ్, ఏలేటి రాజారెడ్డి, గుర్రాల రాజారెడ్డి, మేకల పోచమల్లు, సుంచు ఎల్లయ్య, మీసం నాగరాజు, మీసం మహేందర్, బండిపల్లి రాజబాయ్, కామ శ్రీనివాస్, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## పలు గ్రామాల్లో గ్రామ సభలు


కాశిరెడ్డిపల్లిలో గ్రామసభ నిర్వహిస్తున్న దృశ్యం

**మర్కుక్, జనవరి 21 (ప్రభాతవార్త):** మండల పరిధిలోని అంగడికిష్టాపూర్, ఇప్పలగూడెం, వర్థరాజ్‌పూర్, కాశిరెడ్డిపల్లి గ్రామాల్లో మంగళవారం గ్రామ పంచాయతీ కార్యాలయాలవద్ద గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెడుతున్న రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు అర్హులైన వారికి అందాలన్న ఉద్దేశ్యంతో గ్రామసభలు ఏర్పాటు చేశామని మండల ప్రత్యేకాధికారి బాలకృష్ణ, తహసిల్దార్ ఆరీఫా, ఎంపిడిఓ అశోక్‌కుమార్‌లు తెలిపారు. అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డు, రైతు భరోసా కింద ఎకరానికి రూ.12వేలు రైతు ఖాతాలో జమ చేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఏఓ అనిల్ కుమార్, ఆర్ఐ శ్రీధర్, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## విధి నిర్వహణలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలి : ఎస్ఐ

**హుస్నాబాద్ టౌన్, జనవరి 21,ప్రభాతవార్త :** విధినిర్వహణలో డ్రైవర్లు అప్రమత్తంగా ఉండాలని ఎస్ఐ తోట మహేష్ అన్నారు. మంగళవారం జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలలో భాగంగా హుస్నాబాద్ బస్‌డిపోలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉన్న డ్రైవర్ల పైనే ప్రయాణికులను వారి గమ్యస్థానాలకు చేర్చాల్సిన బాధ్యత ఉందని గుర్తు చేశారు. డ్రైవింగ్ చేసే సమయంలో సెల్‌ఫోన్ వాడకూడదని వివరించారు.అనంతరం డిఎం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ హుస్నాబాద్ డిపోలో పనిచేసే డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపడంతోపాటు 2025వ సంవత్సరంలో యాక్సిడెంట్ ఫ్రీడిపోగా మార్చాలన్నారు.అనంతరం డిపోలో పని చేస్తున్న యాక్సిడెంట్ ఫ్రీ డ్రైవర్లను శాలువాలతో సత్కరించారు.కార్యక్రమంలో ఏఎమ్‌ఎఫ్‌తో పాటు ఆఫీస్ సూపర్‌వైజర్,ట్రాఫిక్ సూపర్‌వైజర్, సెక్యూరిటీ హెడ్‌గార్డ్,గ్యారేజీ సిబ్బందితో పాటు కండక్టర్లు ఉన్నారు.

## పేద కుటుంబాలకు అండగా 'ఆపన్న హస్త మిత్ర బృందం'

**గజ్వేల్ టౌన్, జనవరి 21 (ప్రభాతవార్త):** ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న పేదకుటుంబాలకు గజ్వేల్ పట్టణానికి చెందిన 'ఆపన్న హస్త మిత్ర బృందం' అండగా నిలుస్తూ ఆర్థిక భరోసా కల్పిస్తుంది. గజ్వేల్ మండలం బంగ్లావెంకటాపూర్ గ్రామానికి చెందిన నర్సింలు ఇటీవల మృతిచెందగా భార్య స్వప్న వృద్ధుడైన తండ్రిని, చిన్న కుమారుడు సాత్విక్‌ను చూసుకుంటూ జీవిస్తుంది. ఆమె ఆరోగ్యం సహకరించకపోవడంతో బయటకు వెళ్లలేని పరిస్థితి ఉండగా వీరికి ఎలాంటి ఆస్తిపాస్తులు లేవు. విషయం తెలుసుకున్న ఆపన్న హస్త మిత్ర బృందం సభ్యులు మంగళవారం గ్రామానికి వెళ్ళి నెలకు సరిపడా కిరాణ సరుకులతోపాటు రూ.11వేల నగదు మొత్తం రూ.15వేల ఆర్థిక సహాయం అందించారు. అదే గ్రామానికి చెందిన తల్లి మరణంతో అనాథలైన ముగ్గురు చిన్నారులను కలిసి రూ.15వేల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ఆపన్న హస్త మిత్ర బృందం సభ్యులు మాట్లాడుతూ తమ మిత్ర బృందం ద్వారా ఇప్పటి వరకు 101 సహాయ కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మిత్ర బృందం అధ్యక్షుడు పాశికంటి బాలచంద్రం, ప్రధాన కార్యదర్శి కటుకం శ్రీనివాస్, సభ్యులు కొలిచెలిమె స్వామి, మంగళసాయి, శైలజ, సత్యనారా యణ, గిరిబాబు, మల్లేశం, అరవింద్, భాస్కర్‌రెడ్డి, అభినవ్ కృష్ణ, రాజు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలో గ్రామ సభలు పెట్టారా?

**మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్**

**గజ్వేల్, జనవరి 21 (ప్రభాతవార్త):** మాజీ సిఎం, గజ్వేల్ ఎమ్మెల్యే చంద్రశేఖర్ రావు ఫాంహౌజ్‌లో ఉంటూ గజ్వేల్ నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో ఉండకుండా నియోజకవర్గ సమస్యలను పట్టించుకోకపోవడం సిగ్గుచేటని గజ్వేల్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సర్దార్‌ఖాన్ విమర్శించారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ప్రజాపాలన పేరిట గ్రామసభలు ఏర్పాటుచేసి సమస్యలు తెలుసుకుంటుంటే జీర్ణించుకోలేక కాంగ్రెస్‌పై విమర్శలు చేయడం సరైందికాదన్నారు. బిఆర్ఎస్ పాలనలో ఎప్పుడైనా గ్రామసభలు పెట్టారా అని ప్రశ్నించారు. ప్రతాప్‌రెడ్డి ఏ పార్టీలో అడుగు పెడితే ఆ పార్టీ భూస్థాపితం అవుతుందని, దానికి నిదర్శనం గతంలో జరిగిన సంఘటనలే అన్నారు. ముఖ్యంగా గజ్వేల్ ప్రజలు కెసిఆర్‌ను నమ్మి ఓటు వేస్తే పత్తా లేకుండా పోయినట్లు ఎద్దేవ చేశారు. ఎలాంటి అర్హతలు లేని ప్రతాప్‌రెడ్డి ఎమ్మెల్యే క్యాంపు ఆఫీస్‌లో కూర్చొని రాష్ట్ర అభివృద్ధిని జీర్ణించుకోలేక ప్రతి రోజు కాంగ్రెస్‌ను విమర్శించడం ఏమిటని ప్రశ్నించారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో కెసిఆర్ గజ్వేల్‌కు ఒరగబెట్టింది ఏమీలేదని, కమీషన్ల కోసమే రోడ్లు, భవనాలు నిర్మించి పేదల సంక్షేమాన్ని పక్కన పెట్టారన్నారు. గత పదేండ్ల కాలంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల కోసం బాధితులు ఎదురుచూస్తున్నారని, మున్సిపల్‌పై అధికారం, పెత్తనంకోసం లాటరీ పద్దతిలో కేటాయించిన ఇండ్లు కూడా ఇవ్వలేని దుస్థితి బిఆర్ఎస్‌ది అన్నారు. ఏడాది దాటినా ప్రజల్లోకి రాని కెసిఆర్ ప్రభుత్వ సదుపాయాలు పొందుతుండగా, దమ్ముంటే ఆయనను ప్రజల్లోకి రప్పించాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా ప్రతిపక్ష నేత ప్రతాప్‌రెడ్డి విమర్శలు చేయడం మానుకోవాలని, త్వరలోనే ఆయన అక్రమాల చిట్టా బయటపెడతామని హెచ్చరించారు.


మాట్లాడుతున్న మల్లిఖార్జునరెడ్డి

## కాంగ్రెస్ నాయకులకే సంక్షేమ పథకాలా...!?

**బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ ప్రతినిధి మల్లిఖార్జునరెడ్డి**

**హుస్నాబాద్ రూరల్, జనవరి 21, ప్రభాతవార్త :** ప్రజా పాలన పేరుతో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి చెందిన కార్యకర్తలకే సంక్షేమ పథకాలు అందించాలనే ప్రయత్నం చేస్తుందని బిఆర్ఎస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి అయిలేని మల్లిఖార్జునరెడ్డి మండిపడ్డారు. మంగళవారం హుస్నాబాద్‌లోని ఒకటవ వార్డులో ప్రజా పాలన పేరుతో ప్రభుత్వం నిర్వహించిన గ్రామ సభలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వచ్చిన అధికారులను తమకు వచ్చిన దరఖాస్తులు ఎన్ని,ఎంత మందికి రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యాయని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే అమలు చేస్తామన్న 6 గ్యారంటీలను పక్కనపెట్టిందని విమర్శించారు. ప్రస్తుతం స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎలాగైనా ఓట్లు దండుకోవాలనే ఉద్దేశంతోనే ఇండ్లు, రేషన్‌కార్డులు ఇచ్చినట్లు నటిస్తుందన్నారు. ప్రభుత్వం ఓట్ల రాజకీయాలు మాని ప్రజలకు ఇచ్చిన హామీల మీద దృష్టిపెట్టాలని డిమాండ్ చేశారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డుల కోసం వందల మంది దరఖాస్తు చేసుకుంటే అందులో 10శాతం మందికి కూడా ఇవ్వకుండా తమ పార్టీకి చెందిన నాయకులకే ఇస్తున్నారని ఆరోపించారు.అర్హులందరికి రేషన్‌కార్డులు, ఇండ్లు మంజూరు చేయాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కౌన్సిలర్ పెరుక భాగ్యరెడ్డితో పాటు నాయకులు లక్ష్మన్ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వం ప్రజలకు ఒరగబెట్టిందేమిలేదు : కౌన్సిలర్


మాట్లాడుతున్న కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం

**సిద్దిపేట అర్బన్, జనవరి 21, ప్రభాతవార్త :** రాష్ట్ర సర్కారు ప్రజాపాలన సభలు, గ్రామసభలు, వార్డు సభలంటూ కాలయాపన చేస్తుంది తప్ప ప్రజలకు ఒరగబెట్టిందేమిలేదని కౌన్సిలర్ ధర్మవరం బ్రహ్మం అన్నారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంగళవారం బిఆర్ఎస్ నాయకులు మణిదీప్, కాముని ప్రభాకర్, పెర్క బాబు, లాల్ కమాన్ సంతు, వెంకటేశంలతో కలిసి విలేకరులతో మాట్లాడారు.గత ఏడాది నిర్వహించిన ప్రజాపాలన కార్యక్రమంలో దరఖాస్తు చేసుకున్నవారికి రేషన్‌కార్డులు ఇప్పటివరకు ఇవ్వలేదన్నారు. ప్రజాపాలనలో వచ్చిన దరఖాస్తులను అధికారులు పక్కనపడేయడంతోనే తిరిగి మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సిన పరిస్థితి దాపరించిందన్నారు. గత ప్రజాపాలనలో వచ్చిన ప్రతి దరఖాస్తును ఆన్‌లైన్‌లో అప్లోడ్ చేయలేదన్నారు.దీంతో అర్హులైన పేదలు ఇబ్బందులు పడాల్సి వస్తుందన్నారు. ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల మంజూరులో అనర్హులుగా గుర్తించినవారిని ఎందుకు అనర్హులుగా గుర్తించారో సభలో చెప్పాలన్నారు. స్థానిక ఎన్నికల్లో మరోసారి ప్రజలను మోసంచేయడానికి సర్కారు కుట్రలు చేస్తుందితప్ప ప్రజలకు వచ్చేదేమిలేదన్నారు. రేషన్‌కార్డుల మంజూరులో అర్హులకు న్యాయం చేయాల న్నారు. అర్హులకు న్యాయం చేయకుంటే బిఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆందోళనలు చేస్తామన్నారు.

## ఎన్నిక హామీలను వెంటనే నెరవేర్చాలి : శ్రీనివాస్‌గౌడ్


మాట్లాడుతున్న శ్రీనివాస్‌గౌడ్

**జగదేవ్‌పూర్, జనవరి 21 (ప్రభాతవార్త):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పనగట్ల శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్‌లో బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోసపూరిత హామీలను ఇచ్చి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని, ఆరు గ్యారంటీలను మూడు నెలల్లో అమలు చేస్తామని చెప్పిన రేవంత్ సర్కార్ ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నారు. ప్రజా పాలనలో రేషన్ కార్డుల కోసం అర్జీ పెట్టుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కేవలం స్థానికసంస్థల ఎన్నికల కోసమే ఇందిరమ్మ ఆత్మీయభరోసా, రైతుభరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు ఇస్తామని మరోసారి తెరమీదికి తేవడం ప్రజలను మోసం చేయడానికే అని ఎద్దేవ చేశారు. ఏదిఏమైనా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేదాకా బిఆర్ఎస్ పార్టీ పోరాటం చేస్తుందని, ప్రజల పక్షాన ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ ఉపేందర్‌రెడ్డి, మాజీ మండల కో-ఆప్షన్ సభ్యుడు సయ్యద్ ఎక్బాల్, బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు బుద్ద నాగరాజు, మాజీ సర్పంచ్ యాదవరెడ్డి, నాయకులు కనకయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మహేష్, బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## సిఎం సహాయనిధి చెక్కు అందజేసిన ఎమ్మెల్సీ

**గజ్వేల్ టౌన్, జనవరి 21 (ప్రభాతవార్త):** గజ్వేల్-ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని ఆర్‌అండ్‌ఆర్ కాలనీ పల్లెపహాడ్‌కు చెందిన దివిటి నర్సింలు అనారోగ్యం కారణంగా ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందగా పెద్దమొత్తంలో ఖర్చు కావడంతో ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తు పెట్టుకున్నాడు. అతనికి సిఎం సహాయనిధి నుండి మంజూరైన రూ.24వేల చెక్కును మంగళవారం ఉమ్మడి మెదక్ జిల్లా ఎమ్మెల్సీ డాక్టర్ యాదవరెడ్డి అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ ఊడెం కృష్ణారెడ్డి, కౌన్సిలర్ గోపాల్‌రెడ్డి, డాక్టర్ వాసవచారి, మదుగూరి నర్సింలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు గుణాత్మకమైన విద్యను అందించాలి

**ఎంఈఓ బచ్చలి సత్తయ్య**

**కొండపాక, జనవరి 22, ప్రభాతవార్త :** విద్యార్థులో శాస్త్రీయ విజ్ఞానాన్ని పెంపొందించి విద్యారంగంలో కుకునూరుపల్లి మండలాన్ని ముందుంచుదామని ఎంఈఓ బచ్చలి సత్తయ్య సూచించారు. మంగళవారం కుకునూరుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ విద్యార్థులకు అన్ని అంశాల్లో గుణత్మకమైన విద్యను అందించాలని ఉపాధ్యాయులకు అయన సూచించారు. కనీస సామర్థ్యాలతోపాటు పరిశీలనాత్మక బోధన సాగాలని తెలిపారు. సమాజ భాగస్వామ్యంతో పాఠశాల అభివృద్దికి ముందుకు సాగాలని వివరించారు. పాఠశాలల్లో తప్పని సరిగా తల్లిదండ్రుల సమావేశాలు తప్పకుండా నిర్వహించి వారి పిల్లల చదువులోని సామర్థ్యలను వారికి వివరించాలన్నారు. అపార్ కార్డులు త్వరగా పూర్తి చేయాలని, ఇంగ్లీస్‌పై ఉపాధ్యాయులకు అవగహన కల్పించిన రవీందర్‌ను అభినందించి సత్కరించారు. కార్యక్రమంల అర్పీలు శ్రీనివాస్‌రెడ్డి, శ్రీనివాస్, సిఆర్‌పి సంతోష్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎంఈఓ సత్తయ్య



గ్రామసభలో మాట్లాడుతున్న అధికారులు

## గ్రామాల్లో లబ్దిదారుల ఎంపికకు గ్రామసభలు

**వెల్దుర్తి, జనవరి 21 ప్రభాతవార్త:** ఉమ్మడి మండల వ్యాప్తంగా మంగళవారం రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల కోసం అధికారులు సర్వే నిర్వహించారు. ఆయా గ్రామ పంచాయతీల కార్యాలయంలో గ్రామసభలు నిర్వహించారు. ఇందులో భాగంగ వెల్దుర్తి మండలంలోని కలాన్ శెట్టిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో తహసీల్దార్ కృష్ణ పాల్గొని ప్రజలకు వివరించారు. ప్రజలు ఆందోళన చెందవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు తప్పకుండా అందుతాయని అన్నారు. రేషన్ కార్డుల ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని, అందుకు లబ్దిదారులు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చని అన్నారు. అందుగులపల్లి, చర్లపల్లి, ఎదులపల్లి, హస్తాల్‌పూర్, కుక్కునూరు, రామాయపల్లి, యశ్వంతరావుపేట్‌లలో గ్రామ సభలు జరగగా, మాసాయిపేట మండలంలోని అచ్చంపేట, కొప్పులపల్లి, హకీంపేట గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించారు. ఆయా సంబంధిత అధికారులు పాల్గొని ప్రజలకు వివరాలు వివరించారు.

## అర్హులందరికీ సంక్షేమ పథకాలు : ఎంపిడిఓ



ఈరక్‌పల్లిలో ప్రజా పాలన గ్రామసభ

**నాగల్‌గిద్ద, జనవరి 21, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎంపిడిఓ మహేశ్వరరావు అన్నారు. మంగళవారం మండల పరిధిలోని ఈరక్‌పల్లి, వల్లూర్, గంగారం తండా, పోప్యానాయక్ తండా గ్రామాల్లో ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంలో ఎంపిడిఓ మహేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలు గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. సంక్షేమ పథకాలకై ఎంపికై వారి పేర్లను సభలో అధికారులు చదివి వినిపించారు. ప్రజలు అందచేసిన ధరకాస్తులను అధికారులు స్వీకరించారు.

**కొర్పోలులో...**



మాట్లాడుతున్న ఎంపిఓ శ్రీకాంత్‌గౌడ్

**చౌటకూరు, జనవరి 21, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతిఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ఎంపిడిఓ ఆనంద్‌మేరీ అన్నారు. మండల పరిధిలోని కోర్పోలులో మంగళవారం ప్రజాపాలన గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందమేరీ మాట్లాడుతూ రాజకీయ పార్టీలకు అతీతంగా అర్హులైన అందరికి సంక్షేమ పథకాలు అందిస్తామన్నారు. ఇదిలా ఉంగా ఉమ్మడి పుల్‌కల్ మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించిన గ్రామ సభలు ప్రశాంతంగా ముగిసాయి. ఉప్పరిగూడెంలో ఇందిరమ్మ ఆత్మీయ భరోసాకు 10 మంది లబ్దిదారుల పేర్లు మాత్రమే వచ్చాయని, 10 మందిలో వ్యవసాయ భూమి ఉన్న వారి పేర్లు ఉండటంతో ప్రజలు అభ్యంతరం వ్యక్తం చేశారు. అనర్హులను జాబితాను నుంచి తొలగిస్తామని ఇంచార్జి తహసీల్దార్ మన్నె కిరణ్‌కుమార్ ప్రకటించారు.

## అల్గోల్‌లో పాత పంటల జాతర



అల్గోల్‌లో పాత పంట జాతరకు స్వాగతం పలుకుతున్న గ్రామస్థులు

**జహీరాబాద్, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని అల్గోల్ గ్రామంలో డిడిఎస్ ఆధ్వర్యంలో సంక్రాంతి పర్వదినం రోజు నుంచి ప్రారంభించిన 25వ పాత పంటల జాతర మంగళవారం నిర్వహించారు. గ్రామానికి చేరుకున్న పాత పంటల జాతరను గ్రామస్థులు పూజా కార్యక్రమాలు నిర్వహించి ఆహ్వానించారు. ఈ సందర్బంగా డిడిఎస్ మహిళా సంఘం సభ్యురాలు చుక్కమ్మ న్యాలకంటి మల్లన్న, బక్కప్రభులు మాట్లాడుతూ ప్రతి రైతు 5 రకాల పాత పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. పాత పంటలైన కొర్ర, సజ్జ, సామ, తొగరి, జొన్న, తైద పంటల ఆహారంతో ఆరోగ్యం అదుపులో ఉంటుందన్నారు. డాక్టర్ సాయి ప్రియాంక మాట్లాడుతూ డిడిఎస్, కెవికెనందు రైతులకు వ్యవసాయం,పశువుల పెంపకం, పాత పద్దతుల ద్వార పంటలు పెట్టడం, సేంద్రీయ ఎరువులు పంచగవ్య, కషాయం పంట అధిక దిగుబడికి ఏ విధరంగా పిచకారి చేయాలో, ఎరువుల వాడకంపై, నర్సరీ పెంపకం, కోళ్ల పెంపకం, మట్టి పరీక్షలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డిడిఎస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి దివ్య, గ్రామ సూపర్‌వైజర్ అల్లోల్ నర్సమ్మ, జాతర కో–ఆర్డినేటర్ వినయ్ కుమార్, మంజుల, డిడిఎస్ సిబ్బంది పూలమ్మ, చుక్కమ్మ, విజయలక్ష్మి, చిన్న నర్సమ్మ, బాలయ్య, నర్సింలు, ప్రహ్లద్, రైతులు పాల్గొన్నారు.

## బడి బయట పిల్లలను గుర్తించి పాఠశాలకు...

**వెల్దుర్తి, జనవరి 21 ప్రభాతవార్త:** బడి బయట పిల్లలను గుర్తించి వారిని కాంప్లెక్స్ పరిధిలోని కేజీబీవీ పాఠశాలలో ఏరోళ్ల సునీత, శివచరణ్‌లను జిల్లా పరిషత్ పాఠశాలలో చేర్పించడం జరిగింది. దీనిలో సీఆర్పీ రాజు, పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్, చర్లపల్లి ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు సునీత తదితరులు పాల్గొన్నారు.

## నారాయణఖేడ్‌లో ఎంఐఎం కార్యాలయం ప్రారంభోత్సవం

**నారాయణఖేడ్, జనవరి 21 ప్రభాతవార్త:** నారాయణఖేడ్‌లో ఎంఐఎం పార్టీ కార్యాలయాన్ని ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్ ప్రారంభించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో నారాయణఖేడ్ డివిజన్ ఎంఐఎం అధ్యక్షుడు, న్యాయవాది మొహిద్‌పటేల్ ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్‌కు శాలువ పూలమాల వేసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నారాయణఖేడ్ ఎం.ఐ.ఎం. పార్టీ నాయకులు చంద్‌పాషా, మొహమ్మద్ మజ్జర్, షేక్ అంజాద్, సల్మాన్‌పటేల్, ఇస్మాయిల్,, ఆహ్మద్ పటేల్, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.



పార్టీ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే కౌసర్ మొహియుద్దీన్



దరఖాస్తులను స్వీకరిస్తున్న మండల స్పెషల్ అధికారి ఏడీఏ నూతన్‌కుమార్



సిర్గాపూర్‌లో ప్రజాపాలన గ్రామ సభలో పాల్గొన్న గ్రామస్థులు



ఉస్మాన్‌నగర్ ప్రజాపాలన గ్రామ సభ నిర్వహిస్తున్న దృశ్యం



పాపన్నపేటలో గ్రామ సభలో మాట్లాడుతున్న అధికారి





ఝరాసంగం గ్రామ సభలో మాట్లాడుతున్న ఏఓ వెంకటేశం



అల్లాదుర్గంలో గ్రామసభలో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

## గ్రామ సభలో ఎమ్మెల్యే సంజీవరెడ్డి

**నారాయణఖేడ్ టౌన్, జనవరి 21, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు (ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డులు) అందిచడమే కాంగ్రెస్‌ప్రభుత్వ లక్షమని ఎమ్మెల్యే డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని చాంద్‌ఖాన్‌పల్లి, మంగళపేట్‌లలో ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. గ్రామ సభలకు ఎమ్మెల్యే సంజీవరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ అభివృద్ధి పనులు చేపట్టడం, సంక్షేమ పథకాలు అమలు చేయడంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడు ఆదర్శంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జగ్జీవన్, చైర్మన్ ఆనంద్ స్వరూప్ శెట్కార్, వైస్‌చైర్మన్ దారం శంకర్‌సేట్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాహేర్ అలి, కౌన్సిలర్లు, నాయకులు, అధికారులు వివేకానంద, రాజేష్‌చౌహాన్, రామకృష్ణ, మాజిద్, నర్సింలు, సద్దాం, హనుమండ్లు, అభిషేక్ శెట్కార్, పండరిరెడ్డి, ముంతాజ్ సేట్, జ్ఞానేశ్వర్ పాల్గొన్నారు.

**అల్లాదుర్గంలో...**

**అల్లాదుర్గం, జనవరి 21, ప్రభాతవార్త:** అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందించేందుకు ప్రజా పాలన గ్రామసభలను నిర్వహిస్తున్నట్లు మండల ప్రత్యేక అధికారి కరుణాకర్ అన్నారు. మంగళవారం అల్లాదుర్గంలో నిర్వహించిన గ్రామసభలో కరుణాకర్ పాల్గొని మాట్లలడారు. ఈ నెల 26వ తేదీ నుంచి ప్రజలు సంక్షేమ పథకాలు అందచేయడం ప్రారంభిస్తామన్నారు. ఎంపికైన జాబితాలో అర్హుల పేర్లు లేకుంటే వెంటనే మండల పరిషత్ కార్యాలయంలో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. అర్హులందరికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. కార్యక్రమంలో ఎంపిడిఓ చంద్రశేఖర్, ఆర్ఐ, పంచాయితీ కార్యదర్శి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

**ఝరాసంగం మండలంలో...**

**ఝరాసంగం, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని నర్సాపూర్, బర్దిపూర్, కప్పాడ్, మచ్నూర్, కృష్ణాపూర్ గ్రామాల్లో మంగళవారం ప్రజా పాలన గ్రామ సభలను నిర్వహించారు. గ్రామ సభలో సంక్షేమ పథకాల కొరకు ధరఖాస్తులు చేసుకున్న వారి పేర్లను అధికారులు చదివి వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్ మనోజ్, మండల ప్రత్యేక అధికారి లలితకుమారి, తహసీల్దార్ తిరుమలరావు, మండల అభివృద్ధిఅధికారి సుధాకర్, ఎపిఓ రాజ్‌కుమార్, గ్రామ పంచాయితీ అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

**పాపన్నపేట మండలంలో...**

**పాపన్నపేట, జనవరి 21, ప్రభాతవార్త:** గ్రామాల్లో నిర్వహిస్తున్న ప్రజాపాలన గ్రామ సభలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మండల ప్రత్యేక అధికారి, డిఎల్‌పిఓ యాదయ్య అన్నారు. మంగళవారం మండలంలోని ముద్దాపూర్‌లో నిర్వహించిన గ్రామసభలో యాదయ్య ఆన్‌లైన్‌లో నమోదైన ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డుల లబ్దిదారుల పేర్లను చదివి వినిపించారు. ఆన్‌లైన్‌లో నమోదు కాకుండా ఉన్న అర్హులైన వారు మిగిలిపోతే గ్రామ సభల్లో ధరఖాస్తులు చేసుకోవాలని సూచించారు. జనవరి 26 నుంచి 4 సంక్షేమ పథకాలను అందచేయడం ప్రారంభిస్తామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సతీష్‌కుమార్, ఆర్ఐ శ్రీనివాస్, ఏఓ నాగమాధురి, ఎంపిడిఓ పరమేష్, ఏఈఓ రజిత, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

**ఉస్మాన్‌నగర్‌లో...**

**రామచంద్రాపురం, జనవరి 21, ప్రభాతవార్త:** తెల్లాపూర్ మున్సిపల్‌పరిధిలోని ఉస్మాన్‌నగర్‌లో నిర్వహించిన ప్రజా పాలన గ్రామ సభకు విశేష స్పందన వచ్చిందని డిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ పర్స శ్యామ్‌రావు అన్నారు. కార్యక్రమంలో ప్రత్యేక అధికారి అంబిక, కౌన్సిలర్ చిట్టి, తహసీల్దార్ సంగ్రాంరెడ్డి, ఆర్ఐ, ఆరోగ్య సిబ్బంది,





నారాయణఖేడ్ గ్రామ సభలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి

మునిసిపల్ అధికారులు, నాయకులు గాండ్ల శ్రీనివాస్, ఉమేష్, రవీందర్‌రెడ్డి, వినోద్ కుమార్, కావాలి రాములు, తలారి విష్ణు, పర్సరాములు తదితరులు పాల్గొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని శ్యామ్‌రావు పేర్కొన్నారు.

**కంగ్టి మండలంలో...**

**కంగ్టి, జనవరి 21 ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలు నిర్వహించారు. మంగళవారం దెగుల్‌వాడీ చందర్‌నాయక్ తండాలో ఏడీఏ అలాగే రాజారామ్‌తండా స్పెషల్‌అధికారిగా ఎంపీడీఓ సత్తయ్య ప్రజాపాలనలో దరఖాస్తులు చేసిన లబ్దిదారులకు రేషన్‌కార్డు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా గురించి క్లుప్తంగా వివరించారు. రాజారామ్ తండాలో నూతనంగా 32 రేషన్ కార్డులు వచ్చాయని, 61 మంది పేర్లు నమోదు చేసుకోవాలని, అదేవిధంగా 104 మంది ఇళ్లకు అర్హత ఉన్నారని,19 మందికి ఇంటి స్థలాలులేవని దరఖాస్తును పంపామన్నారు. రానివారు మరలదరఖాస్తులు చేసుకోవచ్చని ఈ ప్రక్రియ నేటితో కాకుండా, శుక్రవారంవరకు దరఖాస్తులు చేసుకోవచ్చని తెలిపారు.వ్యవసాయ అధికారి రాంతీర్థ్ క్లస్టర్ ఏఈఓ సరిఫ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరికి రైతు భరోసా ప్రభుత్వం ఇస్తుందని,ఎలాంటి అపోహాలు నమ్మవద్దని,సర్వేనెంబర్ల వారిగా చదివి వినిపించారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పవార్ రాజుతో పాటు, మాజీ సర్పంచ్‌లు పల్లవిపరశురాం, ఖిరునాయక్, మాజీ ఎంపీటీసీ గంగారాం, బన్సీలాల్, వసురాం, రామ్ కిషన్, బాబుసింగ్, గణేష్, చందర్, బాలరాం, శంకర్, మణిరం, మిట్టు నందునాయక్, నాగనాథ్, ఏక్‌నాథ్, అంగన్వాడీ, ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

**సిర్గాపూర్ మండలంలో...**

**సిర్గాపూర్, జనవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు.చీమల్‌పహాడ్, ఉజలంపహాడ్ గ్రామాల్లో నిర్వహించిన గ్రామసభలో సంక్షేమ పథకాలకై దరఖాస్తులు చేసుకున్నవారి పేర్లను సభలో అధికారులు చదివి వినిపించారు. ఆయా కార్యక్రమాల్లో మండల వ్యవసాయ అధికారి, రెవిన్యూ అధికారులు, ఉపాధిహామి అధికారులు, ఆర్ఐలు, ఐకెపి అధికారులు, ప్రధానోపాధ్యాయులు, ఎంపిడిఓ, ఏఈఓ, పంచాయతీ కార్యదర్శులు, సిసిలు, రైతులు పాల్గొన్నారు.

## మునిపల్లి పాఠశాలలో గ్రంథాయం ప్రారంభం

**మునిపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రాథమిక పాఠశాలలో మంగళవారం గ్రంథాలయాన్ని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మంతూర్ సుధాకర్‌రెడ్డి ప్రారంభించారు. రూమ్ టు రీడ్ స్వచ్చంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సుధాకర్‌రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సి దామోదర్ సహకారంతో మునిపల్లి ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల నూతన భవన నిర్మాణాలకు కృషిచేస్తామన్నారు.మండల విద్యాధికారి భీమ్‌సింగ్ మాట్లాడుతూ విద్యార్థులు సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండాలన్నారు. గ్రంథాలయం ఏర్పాటుకు సహకరించిన రూమ్ టు రీడ్ స్వచ్చంధ సంస్థ బాధ్యులకు కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు మాధవి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అశోక్‌లు కృతజ్ఞతలు తెలిపారు. గ్రంథాలయం ఏర్పాటుతో 1వ తరగతి నుండే విద్యార్థులకు పుస్తకాల పఠనాశక్తి మెరుగుపడుతుందన్నారు. ఈ సందర్బంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక ప్రదర్శనలు, కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ రాములమ్మ, ఖమ్మంపల్లి మాజీ ఎంపిటిసి సభ్యులు సంగమేశ్వర్, నాయకులు నరేష్, గణేష్, ఉపాధ్యాయులు మధురిమ, కవితి, అరుణకుమారి, చంద్రమౌళి, ఆంజనేయులు, కరుణాకర్‌రెడ్డి, బుష్రా, రూమ్ టు రీడ్‌లిటరసీ ఫెసిలిటేటర్ సంధ్య,సిఆర్‌పి మంజుల పాల్గొన్నారు.

## యుఎస్ఎఫ్ఐ క్యాలెండర్ ఆవిష్కరణ

**సంగారెడ్డి బ్యూరో, జనవరి 21 ప్రభాతవార్త:** భారత ఐక్యవిద్యార్థి ఫెడరేషన్ (యూఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ మహనీయుల చరిత్రతో ముద్రించిన 2025 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం కలెక్టరేట్‌లో జిల్లా విద్యాధికారి రాధాకిషన్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ మహనీయుల చరిత్రతో క్యాలెండర్ ముద్రించడం అభినందనీయమని, విద్యార్థి సంఘాలు మహనీయుల చరిత్రను ముందుకు తీసుకెళ్లడంలో మొదటి భాగంలో ఉండాలన్నారు. క్యాలెండర్ ఆవిష్కరించిన వారిలో రాష్ట్ర అధ్యక్షులు రవి, రాష్ట్ర కమిటీ సభ్యులు శేఖర్, జగన్, టీపీటీఎఫ్ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల దాతృత్వం-విద్యార్థులకు అల్పహారం

**పాపన్నపేట, జనవరి 21, ప్రభాతవార్త:** 10వ తరగతి విద్యార్థులకు నిర్వహిస్తున్న ప్రత్యేక తరగతులకు హాజరయ్యే విద్యార్థులు ఆకలితో అలమటించకుండా ఇద్దరు ఉపాధ్యాయులు అల్పాహారం అందించేందుకు ముందుకు వచ్చారు. మండల పరిధిలోని చికోడ్–లింగాయపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు విజయలక్ష్మి, చికోడ్‌కు చెందిన ఉపాధ్యాయులు బాల్‌రెడ్డిలు మంగళవారం 10వేల రూపాయల చొప్పున 20 వేల రూపాయలను విద్యార్థులకు అప్పాహారం అందించేందుకు అందచేశారు.

## క్యాలెండర్ ఆవిష్కరించిన ఎస్ఐ

**ఝరాసంగం, జనవరి 21, ప్రభాతవార్త:** మండలంలోని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ క్యాలెండర్‌ను మంగళవారం ఎస్ఐ నరేష్ ఆవిష్కరించారు. ఈ సందర్బంగా తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై అమృత్ మాట్లాడుతూ కాంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేసి 2 లక్షల 50వేల మంది ఉద్యోగ, ఉపాధ్యాయుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించారు. కార్యక్రమంలో తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వై అమృత్, జిల్లా నాయకులు సురేష్, శ్రీరామ్, నారాయణ, పాండు, నిర్మల, నాగభూషనం, సాయిలు తదితరులు పాల్గొన్నారు.

## పొగాకు ఉత్పత్తులకు దూరంగా ఉండాలి

**మనూర్, జనవరి 21, ప్రభాతవార్త:**

పొగాకు ఉత్పత్తులకు ప్రజలు దూరంగా ఉండాలని, వాటిని వినియోగిస్తే డబ్బులు పోవడంతో పాటు ఆరోగ్యం దెబ్బతింటుందని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రమైన మనూర్‌లో మంగళవారం పొగాకు నియంత్రణ కార్యక్రమాన్ని పురస్కరించుకుని అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పొగాకు ఉత్తులను వినియోగిస్తే కలిగే అనర్థాలను వివరించారు. కార్యక్రమంలో కళాశాల ఇంచార్జి ప్రిన్సిపల్ సాయిబాబా, హెడ్ మాస్టర్ రాజు కుమార్ శెట్టి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, విద్యార్థులు పాల్గొన్నారు.



శివంపేట కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు

## 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిసారించాలి

**చౌటకూరు, జనవరి 21, ప్రభాతవార్త:** జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ఆంగ్లం భోదించే చౌటకూరు, పుల్‌కల్ అందోల్, వట్‌పల్లి మండలాల ఉపాధ్యాయులతో శివంపేట కాంప్లెక్ సముదాయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. చౌటకూరు మండలంలోని ప్రాథమిక స్థాయి ఉపాధ్యాయులు సమావేశం సైతం నిర్వహించారు. ఆయా సమావేశాల్లో పుల్‌కల్, చౌటకూరు మండలాల విద్యాధికారులు వి శంకర్, బి బాలయ్య ఉపాధ్యాయులు పలు సూచనలు చేశారు. 10వ తరగతి విద్యార్థులపై ప్రత్యేక దృష్టిని సారించాలని, వంద శాతం ఉత్తీర్ణులు అయ్యేలా తగు సూచనలు, సలహాలు అందచేయాలని ఉపాధ్యాయకలు ఎంఈఓలు సూచించారు.కార్యక్రమంలో శివంపేట జిల్లా కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి మల్లేశం, ఆర్‌పిలు, సిఆర్‌పిలు వినయ్ పాల్గొన్నారు.

## అర్హులందరికి సంక్షేమ పథకాలు

**మనూర్, జనవరి 21, ప్రభాతవార్త:** అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందిస్తామని ప్రత్యేక అధికారి వెంకటస్వామి అన్నారు. అర్హులై ఉండి మంజూరు లిస్టులో పేరు లేని వారు ధరఖాస్తులు చేసుకోవాలని అర్హులకు సంక్షేమ పథకాలు అందిచడమే ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుందన్నారు. కార్యక్రమంలో పంచాయతీకార్యదర్శి సుభాష్,సంధ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు ఆకాష్, ఫీల్డ్ అసిస్టెంట్ రాజు, ప్రజలు, ఎఎన్ఎం, ఎడబ్లుటి పాల్గొన్నారు.

## యోగాతో సంపూర్ణ ఆరోగ్యం

**చిన్నశంకరంపేట,జనవరి 21,ప్రభాతవార్త:** యోగాతో సంపూర్ణ ఆరోగ్యం పెంపొందుతుందని చిన్నశంకరంపేట ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ శశిధర్ అన్నారు. మంగళవారం నాడు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవరణలో టెలిమానస్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు యోగా, ధ్యాన్యంను చేయించారు. శారీరక వ్యాయమం తప్పనిసరిగా చేయాలని, ప్రస్తుత తరుణంలో మానసిక ఒత్తిడిని ఎదుర్కోవడానికి యోగా ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. మానసికంగా ధృడంగా ఉంటేనే వార్షిక పరీక్షలలో అత్యుత్తమ ఫలితాలను సాధిస్తారని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సుబుద్ది, ప్రణితలతో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు : ఎంపిడివో

**పటాన్‌చెరు, జనవరి 21,ప్రభాతవార్త:** అర్హులందరికీ ప్రభుత్వ పథకాలు అందుతాయని ఎవరు కూడా నిరాశకు చెందకాకూడదని జిన్నారం ఎంపీడీవో అరుణారెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని పలు గ్రామపంచాయితీలలో గ్రామసభలను నిర్వహించి, అర్హుల పేర్లను ప్రకటించారు. ఈనెల 26 తేదీ నుండి ప్రభుత్వం ప్రకటించిన రైతు భరోసా,రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, రైతు ఆత్మీయ భరోసా వంటి నాలుగు పథకాలు ప్రారంభం కాబోతున్నాయని ప్రజలకు వివరించారు. మంగంపేట గ్రామపంచాయితీలో అధికారులు గ్రామసభ నిర్వహించగా ప్రభుత్వ పథకాలు అర్హులైన వ్యక్తులకు అందట్లేదని టిఆర్ఎస్ నాయకులు ధర్నా నిర్వహించారు

## ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి

**ఘట్‌కేసర్, జనవరి 21 ప్రభాతవార్త :** ప్రభుత్వ సంక్షేమపథకాలను అర్హులైన ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఘట్‌కేసర్ ఇందిరమ్మకమిటీ సభ్యులు బొక్క సత్తిరెడ్డి అన్నారు. మంగళవారం ప్రజాపాలన వార్డుసభలు ప్రారంభమైన స ందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలమేరకు ఆరుగ్యారెంటీల అమలులో భాగంగా అర్హులైన పేదలకు రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయభరోసా భూమిలేని వ్యవసాయ కూలీలకు సంవత్సరానికి రూ.12,000లు ఆర్థికసాయం అందజేస్తారని తెలిపారు.

మైనార్టీ బాలుర గురుకుల పాఠశాల, కళాశాలలో

## అడ్మిషన్లకు దరఖాస్తుల ఆహ్వానం

**నారాయణఖేడ్, జనవరి 21 ప్రభాతవార్త:** మైనార్టీ గురుకుల పాఠశాల, కళాశాలల్లో చదువుకునేందుకు ఆయా తరగతుల విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు నారాయణఖేడ్ మైనార్టీ బాలుర పాఠశాల, కళాశాల ప్రిన్సిపాల్ ఎం.ఎ.ఖాదర్ ఒక ప్రకటనలో తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ 2025–2026 విద్యా సంవత్సరానికి ఐదవ తరగతిలో మైనార్టీలకు 60 సీట్లు, నాన్‌మైనార్టీలకు 20, ఆరు, ఏడు, ఏనిమిదవ తరగతిలో మైనార్టీ విద్యార్థులకు సీట్లు అందుబాటులో ఉన్నాయని ప్రిన్సిపాల్ తెలిపారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరంలో ప్రవేశానికి బాలురకు ఎంఈసీ, సీఈసీ గ్రూపులు ఉన్నాయని, ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో 40 సీట్లు, అందులో 30 సీట్లు మైనార్టీలకు 10 నాన్ మైనార్టీలకు అడ్మిషన్లు తీసుకోవడం జరుగుతుందన్నారు. విద్యార్థులు దరఖాస్తులు ఆఫ్‌లైన్‌లో పూర్తిచేసినవారు కళాశాలలో, ఆన్‌లైన్‌లోనూ దరఖాస్తులు చేసుకోవచ్చని చెప్పారు. దరఖాస్తు చేసుకునేందుకు కావలసి ధృవపత్రాలు ఆధార్‌కార్డు, రెండు ఫొటోలు, ఆదాయ, నివాస, కుల ధృవీకరణ పత్రాలు,సెల్‌నెంతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. మిగతా వివరాలకు సెల్ నెంబర్ 7995057963, 9000082135,8978559870లకు సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ అవకాశాన్ని ఈ ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## పొగాకు తాగడం ఆరోగ్యానికి హానికరం

**నారాయణఖేడ్, జనవరి 21 ప్రభాతవార్త:** పొగాకు ఉత్పత్తులు వాడకం వల్ల మానవ ఆరోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని ప్రతి ఒక్కరూ పొగాకు తాగడం మానివేసి ఆరోగ్యంగా ఉండాలని జిల్లా పొగాకు నియంత్రణ విభాగం సూపర్‌వైజర్ విష్ణువర్ధన్‌రెడ్డి అన్నారు. మంగళవారం నారాయణఖేడ్‌లో సంత, రాజీవ్ చౌరస్తా, బస్టాండ్ ప్రాంతల్లో పొగాకు తాగేవారికి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్బంగా ఆయన మాట్లాడుతూ పొగాకు తాగడంవల్ల మనుషుల్లో హైపర్ టెన్షన్, నోటి క్యాన్సర్, శ్వాసకోస, గుండె సంబంధిత వ్యాధులు సంక్రమించే అవకాశం ఉందన్నారు. బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చేయడం సెక్షన్ 4 ప్రకారం నేరమని అందుకు రూ. 200 జరిమానా విధిస్తారని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆదేశాల మేరకు జిల్లాలోని వివిధ పాఠశాలల్లో విద్యార్థులకు పొగాకుపై అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది హర్షత్ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ చిన్నారులకు దుస్తుల పంపిణీ

**వెల్దుర్తి, జనవరి 21 ప్రభాతవార్త:**

వెల్దుర్తి గ్రామ పంచాయతీ పరిధిలోని కోట కింద అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు మొదటిసారిగా మంగళవారం ప్రభుత్వ పరంగా దుస్తులను పంపిణీ చేశారు. ఐసీడీఎస్ సూపర్‌వైజర్ వరలక్ష్మీ చిన్నారులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ నాగరాణి, చిన్నారుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## 8 మంది జూదరులపై కేసు నమోదు

### -రూ. 53,667 నగదు, 5 మొబైల్‌లు స్వాధీనం

**మనూర్, జనవరి 21, ప్రభాతవార్త:** మండల పరిధిలోని రాణాపూర్ గ్రామ శివారులో పేకాట ఆడుతున్న 8 మందిని అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ ఎన్.శంకరయ్య తెలిపారు. రాణాపూర్ గ్రామ శివారులో కొందరు జూదం ఆడుతున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 8 మందిని, వారినుంచి రూ.53667 నగదు, 5 సెల్‌ఫోన్‌లను స్వాధీనం చేసుకున్నామన్నారు. 8 మందిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు శంకరయ్య వివరించారు. పోలీసు ఠాణా పరిధిలో ఎవరైన జూదం ఆడితే తమకు సమాచారం అందించాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు రహస్యంగా ఉంచుతామని శంకరయ్య పేర్కొన్నారు. జూదం ఆడినా, గుట్కా, గంజాయి అమ్మినా, రవాణా చేసినా కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ శంకరయ్య హెచ్చరించారు.